teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 346 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 29 మార్చి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



## ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్

కొడంగల్ లో ఓటును వినియోగించుకున్న సీఎం రేవంత్ రెడ్డి

99.86% ఓట్లు పోలింగ్

.. వివరాలు 2లో

# బీఆర్ఎస్‌కు భారీ షాక్

## ఎంపీ బరి నుంచి తప్పుకున్న కడియం కావ్య

### కేసీఆర్, కార్యకర్తలను క్షమించాలంటూ లేఖ

### వరంగల్‌లో సమన్వయం లోపించదని ఆరోపణ

బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య పోటీ నుంచి తప్పుకొన్నారు. ఈ మేరకు పార్టీ అధినేత కేసీఆర్ కు లేఖ రాశారు. బీఆర్ఎస్ నుంచి పోటీ చేసే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. కాగా, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం కావ్యను వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా కేసీఆర్ ఇటీవల ప్రకటించారు. 'ఇటీవల మీడియాలో వస్తోన్న కథనాలు, అవినీతి, భూకబ్జాలు, ఫోన్ ట్యాపింగ్, లిక్కర్ స్కామ్ ఆరోపణలు పార్టీ ప్రతిష్టను దిగజార్చాయి. అంతే కాకుండా, వరంగల్ జిల్లాలో పార్టీ నాయకుల మధ్య సమన్వయం లోపించింది. ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. ఒకరికొకరి మధ్య సహకారం కొరవడింది. ఇలాంటి పరిస్థితుల్లో పోటీ నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నాను. అధినేత కేసీఆర్, పార్టీ కార్యకర్తలు నన్ను మన్నించాలి.' అని కావ్య లేఖలో పేర్కొన్నారు. అయితే, ఆమె కేసీఆర్ కు లేఖ రాయడం పార్టీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

తెలంగాణ బ్యూరో, మార్చి 28 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ పార్టీకి ఇప్పటికే వరుస షాక్ లు తగులుతున్నాయి. పార్టీ సీనియర్ నేతలంతా ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. సీనియర్ నేత కె.కేశవరావు, ఆయన కుమార్తె, జీహెచ్ఎంపీ మేయర్ విజయలక్ష్మి బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరనున్నట్లు ప్రకటించారు. వారు కాంగ్రెస్ లో చేరేందుకు

మిగతా 2 లో



### ఫిబ్రవరి నెలాఖరున రాష్ట్ర ఆదాయం

# రూ.1.51 లక్షల కోట్లు

## పన్నుల రూపంలో వాసులయింది 1.24 లక్షల కోట్లు

## పన్నేతర ఆదాయం 20 వేల కోట్లు..

### జీఎస్టీ, స్టాంపులు రిజిస్ట్రేషన్ల నుండి బారీ ఆదాయం




తెలంగాణ బ్యూరో, మార్చి 28 (తీన్మార్ న్యూస్): ఫిబ్రవరి నెలాఖరు వరకు రాష్ట్ర ఖజానాకు ₹1.51 లక్షల కోట్లకు పైగా ఆదాయం సమకూరింది. పన్నుల రూపంలో ₹ 1.24లక్షల కోట్లు, పన్నేతర ఆదాయం ద్వారా, ₹ 20 వేల కోట్లకు పైగా ఆదాయం వచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి కేంద్రం నుంచి రూ.7వేల కోట్లలోపు మాత్రమే గ్రాంట్లు రూపంలో సమకూరాయి. ఆర్థిక సంవత్సరంలో 11 నెలలు ముగిసే నాటికి ఆదాయం బడ్జెట్ అంచనాల్లో 70శాతాన్ని, వ్యయం 75 శాతాన్ని


# ఎంపీ ఎన్నికలు అయ్యాకే రైతు రుణమాఫీపై రానున్న స్పష్టత

### తప్పులు పునరావృతం కాకుండా పకడ్బందీ ఏర్పాట్లు

తెలంగాణ బ్యూరో, మార్చి 28 (తీన్మార్ న్యూస్): రైతు రుణమాఫీపై రేవంత్ సర్కారు కసరత్తు మొదలుపెట్టింది. గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే బ్యాంకులతో దీనిపై చర్చించారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల వరకు పంట రుణాల మాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి

మిగతా 2 లో





మిగతా 2 లో

### ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్‌పై

# విమర్శల జోరు

### కేసీఆర్ ఫామ్ హౌస్ వార్ రూమ్ తనిఖీకి కాంగ్రెస్ నేతల డిమాండ్

### ఫామ్ హౌస్ సీజ్ చేయాలని కాంగ్రెస్ నేతలు డీజీపీకి ఫిర్యాదు

తెలంగాణలో సంచలనంగా మారిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్ పాత్రపై విమర్శల జోరు పెరుగుతోంది. ఫోన్ ట్యాపింక్ కేసులో కేసీఆర్ పాత్ర ఉందని ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీ ముఖ్యనేతలు ఆరోపిస్తుండగా తాజాగా కేసీఆర్ ఫామ్ హౌస్ లో ఏర్పాటు చేసిన వార్ రూమ్ ను తక్షణమే తనిఖీ చేసి ఫామ్ హౌస్ ను సీజ్ చేయాలని కాంగ్రెస్ నేతలు డీజీపీకి ఫిర్యాదు చేశారు.

తెలంగాణ బ్యూరో, మార్చి 28 (తీన్మార్ న్యూస్): ఈ మేరకు గురువారం టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్, కాంగ్రెస్ మీడియా కన్వీనర్లు డీజీపీకి కంప్లయింట్ చేశారు. నాటి సీఎం కేసీఆర్ రోజుల తరబడి ఫామ్ హౌస్ లోనే ఉంటూ ప్రతిపక్షం, వ్యాపారుల ఫోన్లు ట్యాపింగ్ చేస్తూ వారిపై అక్రమ కేసులు

మిగతా 2 లో


## కవిత కొడుకుకు ఎగ్జామ్స్ ఉన్నాయని

# బేయిల్ కోరిన లాయర్లు

### సిల్లీ రీజన్స్‌తో బెయిల్ రిజెక్ట్ చేసిన జడ్జ్

ఢిల్లీ, మార్చి 28 (తీన్మార్ న్యూస్): లిక్కర్ స్కామ్ కేసులో తాజాగా కలవకుంట్ల కవిత అరెస్టు అయిన సంగతి మనందరికీ తెలిసిందే. అయితే కేంద్ర దర్యాప్తు సంస్థలు తీసుకువచ్చిన ఇలాంటి కేసులను రోజ్ వెన్యూ కోర్టులో విచారణ జరుపుతుంటారు. అయితే ఈ కోర్టులో ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు

మిగతా 2 లో






### ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్‌పై

# విమర్శల జోరు

### కొండా దంపతుల ఫోన్లు ట్యాప్ వ్యవహారంలో ఎర్రబెల్లి దయాకర్ పై సురేఖ ఆరోపనలు

వరంగల్, మార్చి 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండ సురేఖ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రకంపనలు సృష్టిస్తున్న

మిగతా 2 లో




### ఈఈ మెయిన్ (సెషన్-2) పరీక్ష షెడ్యూల్లో స్వల్ప మార్పు

ఏప్రిల్ 15 వరకు జరగాల్సిన పరీక్షలను ఏప్రిల్ 12 వరకే కుదించిన ఎన్టీఏ

.. వివరాలు 2లో



### రైతుల సమస్యలు చూస్తే గుండె తరుక్కుపోతోంది

ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు

ప్రభుత్వం పై విరుచుకుపడ్డ కల్వకుంట్ల తారకరామారావు

.. వివరాలు 2లో

## ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్

మహబూబ్ నగర్, మార్చి 28 (తీన్మార్ న్యూస్): ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ముగిసింది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగిన పోలింగ్‌లో 99.86% ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 1439 మంది ఓటర్లకు గాను అధికారులు 10 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్లలో 1439కి మందికి గాను 99.86%తో 1437 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నారాయణపేట, నాగర్ కర్నూల్ పోలింగ్ కేంద్రాలలో ఇద్దరు ఓటర్లు మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకోలేకపోయారు. మహబూబ్ నగర్ లో 245, వనపర్తి లో 218, గద్వాలలో 225 , కొల్లాపూర్ లో 67, అచ్చంపేటలో 79, కల్వకుర్తిలో 72 మంది, షాద్నగర్ లో 171 మంది ఓటర్లు అందరూ (100%) తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నాగర్ కర్నూల్ లో 101 మందికి 100మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోలేదు. నారాయణపేటలో 205 మందికి 204 మంది ఓటు హక్కును వినియోగించుకోగా ఒక్కరు తమ ఓటును వినియోగించుకోలేదు. కాగా, కొడంగల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ సరళిని బట్టి గెలుపు పట్ల కాంగ్రెస్ వర్గాలు ధీమాగా ఉన్నాయి.

## ఎంపీ ఎన్నికలు అయ్యాకే రైతు రుణమాఫీపై రానున్న స్పష్టత

మొదటి పేజీ తరువాయి

ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఎంపీ ఎన్నికలు పూర్తయిన వెంటనే రుణమాఫీపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన వెలువడుతుందని చెబుతున్నారు. గతంలో లక్ష రూపాయల వరకు పంట రుణాలు మాఫీ చేస్తామని చెప్పి అధికారం చేపట్టిన బీఆర్ఎస్ రుణమాఫీ చేసేందుకు అనేక కొర్రీలు పెట్టిందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. రాష్ట్రంలో మొత్తం 40 లక్షల మంది రైతులకు రూ.25,916 కోట్లు మాఫీ చేయాల్సి ఉంటే కుటుంబంలో ఒకరికి మాత్రమే వర్తిస్తుందని కొర్రీ పెట్టి లబ్ధిదారుల సంఖ్యను దారుణంగా కుదించిందని చెబుతోంది. ఐదేళ్ల పాటు విడతల వారీగా రుణమాఫీ నిధులు విడుదల చేసిన అప్పటి ప్రభుత్వం చివరకు కేవలం 23 లక్షల మంది రైతులకే రుణమాఫీ చేసినట్టుగా అధికారులు తేల్చారు. దాదాపు 17 లక్షల మంది రైతులకు రుణమాఫీ సొమ్ము ఎగవేసినట్టుగా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో గతంలోలాగా తప్పులు జరగకుండా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేసే ప్రతిపాదనలపై మొదటి వంద రోజుల్లోనే కసరత్తు మొదలు పెట్టినట్లు అధికారులు చెబుతున్నారు.

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్‌పై విమర్శల జోరు

మొదటి పేజీ తరువాయి

బనాయించారని ఇటువంటి చర్యలు చట్టవిరుద్ధం అని తెలిసి కూడా నాటి అధికారులు ఇందుకు సహకరించారని అందువల్ల ఈ విషయంలో లోతైన విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. 2021లో జరిగిన హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో హరీశ్ రావు తెరవెనుక ఉండి ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడ్డారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అనుమానితులు, అరెస్ట్ అయిన వారి ఆస్తుల వివరాలు తీసు ఏసీబీ, ఈడీ సంస్థలతో దర్యాప్తు చేయాలని కోరారు. వారి బినామి పేర్ల మీద ఉన్న ఆస్తులను గుర్తించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్, హరీశ్ రావు, కేటీఆర్, సంతోష్ రావు పాత్రపై లోతుగా విచారించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## కవిత కొడుకుకు ఎగ్జామ్స్ ఉన్నాయని బేయిల్ కోరిన లాయర్లు

మొదటి పేజీ తరువాయి

గురించి చాలా ఆసక్తికరమైన వాదనను వినిపించాయి. అయితే ఈ కేసు పై కవిత చాలా క్లారిటీగా ఇది మనీ లాండరింగ్ కి సంబంధించిన కేసు కాదు పొలిటికల్ లాండరింగ్ కు సంబంధించిన కేసు. ప్రతి పక్షాలు నామీద కక్ష సాధింపు చర్యలు తప్ప దీనిలో ఎలాంటి స్కామ్ లేదు అంటూ తెలియజేశారు. ఈ విధంగా కల్వకుంట్ల కవిత కోర్టులో తన తరపున వాదనలు వినిపించారు. మరోపక్క ఈడి ఏమో లేదు కచ్చితంగా స్కామ్ జరిగింది మీకు సాక్షాలు కూడా సబ్ మిట్ చేశామంటూ వాదనలు వినిపించారు. ఈ క్రమంలో బేయిల్ కావాలని కలవకుంట్ల కవిత తరపున లాయర్లు కోరడం జరిగింది.అయితే ఇక్కడ కవిత తరపున లాయర్లు బెయిల్ కోరుతూ కవిత కొడుకుకు త్వరలో ఎగ్జామ్స్ ఉన్నాయని తన కొడుకును ఆమె చదివించుకోవాలని దానికి బేయిల్ ఇవ్వమని అడిగారు. అయితే ఈ వాదనలు అనేవి జడ్జికి చాలా కోపం తెప్పించాయని చెప్పాలి. దీంతో కోర్టు కూడా ఇలాంటి సిల్లీ రీజన్స్ కు బెయిల్ రిజెక్ట్ చేయడం జరిగింది. దీంతో కవితను తీహార్ జైలుకు జ్యూడిషియల్ కస్టడి కు పంపించడం జరిగింది. అయితే తీహార్ జైల్ గురించి ఈ మధ్యకాలంలో బాగా వినిపిస్తుంది. అక్కడ ఎన్నో రకాల ఫెసిలిటీస్ కూడా ఉంటాయని వార్తలు ఉన్నాయి. అయితే ఆ జైలుకు కవితను పంపించడం జరిగింది. అయితే కోర్టులో జరిగిన వాదన గురించి కవిత బెయిల్ కు చెప్పిన రీజన్స్ గురించి చాలామంది ఇప్పుడు నవ్వుకుంటున్నారు. అయితే లిక్కర్స్ స్కామ్ కేసులో ఆమెను ఇరికించారా లేక నిజంగానే ఆమెకు సంబంధం ఉందా అనేది పక్కన పెడితే , ఈ కేసులో బీజేపీ కు సంబంధించిన నాయకులు కూడా ఉన్నప్పటికీ వారిని దీంట్లోకి లాగడం లేదని కవిత చాలా స్ట్రాంగ్ గా తెలియజేశారు. ఈ క్రమంలోనే బీజేపీ వాళ్లు ఎన్ని తప్పులు చేసినా వాషింగ్ పౌడర్ నిర్మా లాగా అయిపోతారు అంటూ తెలియజేస్తున్నారు. అయితే వాస్తవానికి కేంద్రంలో ఏ పార్టీ ఉన్నా సరే ఆ పార్టీ నాయకులు ఎలాంటి తప్పులు చేసినా వాషింగ్ పౌడర్ నిర్మలాగా వెంటనే తెల్లగా అయిపోతారు. అంటే ఎలాంటి తప్పులు లేకుండా అయిపోతారు. ఇక ఇదే విషయాన్ని కవిత చాలా గట్టిగా చెప్పడం జరిగింది. కాగా ఈ కేసులో కవిత ఎంతవరకు ఇన్వాల్వ్ అయ్యారు అనేది కోర్టు చెప్పాల్సి ఉంది. మరి కవిత మాత్రం చాలా సందర్భాల్లో కడిగిన ముత్యం లాగా నేను బయటకు వస్తానంటూ చెప్పుకొస్తున్నారు. మరి లిక్కర్ స్కామ్ కేసు లో ఏం జరుగుతుందనేది వేచి చూడాల్సిందే.

## జేఈఈ మెయిన్ (సెషన్-2) పరీక్ష షెడ్యూల్లో స్వల్ప మార్పు

తెలంగాణ బ్యూరో, మార్చి 28 (తీన్మార్ న్యూస్): జేఈఈ మెయిన్ (సెషన్-2) పరీక్ష షెడ్యూల్లో మరోసారి స్వల్ప మార్పు చోటుచేసుకుంది. ఏప్రిల్ 4 నుంచి 15 వరకు జరగాల్సిన పరీక్షలను ఏప్రిల్ 4 నుంచి 12 వరకే నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించింది. అంతకుముందు ఏప్రిల్ 1 నుంచి 15 వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ రెండుసార్లు తేదీల్లో మార్పులు చేసింది. సవరించిన షెడ్యూల్ ప్రకారం జేఈఈ మెయిన్ పేపర్-1 (బీఈ/బీటెక్) పరీక్ష ఏప్రిల్ 4, 5, 6, 8, 9 తేదీల్లో నిర్వహించనున్నారు. పేపర్ - 2 పరీక్ష ఏప్రిల్ 12వ తేదీన నిర్వహించనున్నారు. పేపర్-1 పరీక్ష రెండు షిఫ్టుల్లో (ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకుబీ మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు) జరగనుండగా, పేపర్-2 పరీక్ష ఒకే షిఫ్టు (ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు) జరుగుతుంది. విద్యార్థులు సిటీ ఇంటిమేషన్ వివరాలను jeemain.nta.ac.in వెబ్సైట్లో చూసుకోవచ్చు. త్వరలో అడ్మిట్ కార్డులు విడుదల కానున్నాయి.

## కొండా దంపతుల ఫోన్లు ట్యాప్ వ్యవహారంలో ఎర్రబెల్లి దయాకర్ పై సురేఖ ఆరోపనలు

మొదటి పేజీ తరువాయి

సమయంలో కొండా సురేఖ మాజీ సీఎం కేసీఆర్ పైన, తెలంగాణ మంత్రులపైన సంచలన ఆరోపణలు చేశారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ కార్యకలాపాలను ప్రారంభించిన కొండ సురేఖ ఈ సందర్భంగా మాట్లాడారు. తన భర్త కొండా మురళి ఫోన్ ను, తన ఫోన్ ను కూడా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ట్యాప్ చేయించాడని సురేఖ ఆరోపించారు. కేసు విచారణలో అన్ని విషయాలు బయటకు వస్తాయని కొండ సురేఖ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ లో కీలక భూమిక పోషించిన పోలీసులతోపాటు ఎవరిని వదలబోమని కొండా సురేఖ స్పష్టం చేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కొండా సురేఖ ఎర్రబెల్లి దయాకర్ రావు పై సంచలన ఆరోపణలు చేశారు. లిక్కర్, కాళేశ్వరం, ఫోన్ టాపింగ్ కేసుల్లో కెసిఆర్ కుటుంబం ఊచలు లెక్క పెట్టక తప్పదని పేర్కొన్నారు. ఇక ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేటీఆర్ పాత్ర కూడా బయటకు వస్తుందని పేర్కొన్నారు కొండ సురేఖ. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలను దుర్వినియోగం చేసిందని పేర్కొన్నారు. కాళేశ్వరం అవినీతిలో బిజెపికి వాటా ఉందని మేఘాకృష్ణారెడ్డి బీజేపీకి వందల కోట్ల రూపాయలు విరాళంగా ఇచ్చారని, అందుకే బిజెపి ఈ వ్యవహారం పై నోరు మెదపడం లేదని కొండా సురేఖ ఆరోపించారు. కెసిఆర్ సీఎంగా ఉన్న సమయంలో ఆయన కుమార్తె లిక్కర్ దందా చేసిందని, అవినీతి సొమ్ముతోనే కేసీఆర్ కుటుంబం కోట్లకు పడగలెత్తిందని కొండ సురేఖ ఆరోపించారు. పదేళ్లు తెలంగాణాను దోచుకున్నారని, అనేక స్కాములకు పాల్పడ్డారని ఆరోపించారు. ఇక రాష్ట్రంలో అన్యాక్రాంతమైన దేవాదాయ భూములను కాపాడేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.


# బీఆర్ఎస్‌కు భారీ షాక్

మొదటి పేజీ తరువాయి

ముహూర్తం ఫిక్స్ చేసుకున్నారు. ఈ నెల 30న సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరనున్నట్లు విజయలక్ష్మి ప్రకటించారు. గురువారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను కలిసిన సీనియర్ నేత కె.కేశవరావు పార్టీ మార్పుపై వివరణ ఇచ్చారు. తాను ఎందుకు పార్టీ మారుతున్నదీ గులాబీ బాస్ కు వివరించారు. ఆయనతో భేటీ అనంతరం కేకే మీడియాతో మాట్లాడారు. పార్టీకి సంబంధించిన పలు అంశాలపై కేసీఆర్ తో చర్చించానని చెప్పారు. పార్టీ అంతర్గత అంశాలపైనా చర్చ జరిగిందని.. కవితను అక్రమంగా అరెస్ట్ చేశారని అన్నారు. 'కేసీఆర్ నాకు చాలా గౌరవం ఇచ్చారు. నాకు కూడా ఆయనపై గౌరవం ఉంది. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు నాకు బాగా సహకరించారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ లోనే ఉన్నారు. 84 ఏళ్ల వయసులో తిరిగి సొంత పార్టీలోకే వెళ్లాలని నిర్ణయించుకున్నా.' అని కేశవరావు స్పష్టం చేశారు. అయితే, కేకే నిర్ణయంపై కేసీఆర్ అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. పదేళ్ల పాటు పార్టీలో పెద్ద పీట వేసి పదవులు ఇస్తే.. కష్టకాలంలో వదిలేసి వెళ్లిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. తనకు ఉన్న ఇబ్బందులను ఆయన చెప్పబోగా.. సాకులు చెప్పవద్దని మండిపడినట్లుగా తెలుస్తోంది. అయితే, 'నేను పుట్టింది కాంగ్రెస్ లో.. కాంగ్రెస్ లోనే చనిపోతాను.' అని కేకే చెప్పినట్లు సమాచారం. ఈ క్రమంలో ప్రజలు అన్నీ గమనిస్తున్నారని.. కేసీఆర్ కేకేతో అన్నట్లు తెలుస్తోంది. అటు, అధికార పార్టీలో ఉంటేనే సమస్యల పరిష్కారం సులువవుతుందని కేకే కుమార్తె విజయలక్ష్మి పేర్కొన్నారు.

## ఫిబ్రవరి నెలాఖరున రాష్ట్ర ఆదాయం రూ.1.51 లక్షల కోట్లు

మొదటి పేజీ తరువాయి



అధిగమించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 11 నెలలు ముగిసే నాటికి రాష్ట్ర బడ్జెట్ అంచనాలను 70 శాతం మాత్రమే అధిగమించింది. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ కాగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం అందించిన వివరాల మేరకు 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఫిబ్రవరి నెలాఖరు వరకు ఖజానాకు ₹1,51,947 కోట్ల ఆదాయం సమకూరింది. బడ్జెట్‌లో అంచనా వేసిన మొత్తం ₹2,15,566 కోట్లలో ఇది 70శాతానికి పైగా ఉంది. అందులో పన్నుల రాబడి ₹1,24,146 కోట్లు. బడ్జెట్ అంచనాల్లో పన్ను ఆదాయం 81 శాతానికిపైగా చేరుకొంది.

**పెద్దమొత్తంలో ఆదాయం**

జీఎస్టీ ద్వారా రూ.42,441 కోట్లు, స్టాంపులు-రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.12,980 కోట్లు, అమ్మకం పన్ను ద్వారా రూ.27,467 కోట్లు సమకూరాయి. ఎక్సైజ్ పన్నుల రూపంలో రూ.18,927 కోట్లు, కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటాగా రూ.14,955 కోట్లు, ఇతర పన్నుల ద్వారా రూ.7,374 కోట్లు ఖజానాకు చేరాయి. కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా బడ్జెట్‌లో అంచనా వేసిన మొత్తం కంటే స్వల్పంగా ఎక్కువగా వచ్చింది. అమ్మకం పన్ను అంచనాలను 70 శాతంలోపే అందుకొంది. పన్నేతర ఆదాయం రూ.22,808 కోట్లు అంచనా వేయగా ఫిబ్రవరి నెలాఖరు వరకు అందులో 91 శాతానికి పైగా రూ.20,845 కోట్లు ఖజానాకు చేరాయి. ఫిబ్రవరి నెలాఖరు వరకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అప్పుల మొత్తం రూ.41,448 కోట్లు. అన్ని రకాలుగా ఖజానాకు ఫిబ్రవరి నెలాఖరు వరకు వచ్చిన మొత్తం రూ.1,93,428 కోట్లు. బడ్జెట్ అంచనా అయిన 2,59,861 కోట్లలో ఇది 74 శాతానికి పైగా ఉంది.

**ఖర్చుల లెక్క ఇదే**

ఖర్చు విషయానికి వస్తే ఫిబ్రవరి నెలాఖరు వరకు ప్రభుత్వం చేసిన వ్యయం మొత్తం రూ.1,87,357 కోట్లు. బడ్జెట్ అంచనా రూ.2,49,209 కోట్లలో ఇది 75 శాతానికిపైగా ఉంది. వడ్డీ చెల్లింపుల కోసం రూ.20,844 కోట్లు, వేతనాల కోసం రూ.35,739 కోట్లు, పింఛన్ల కోసం రూ.15,344 కోట్లు, రాయితీల కోసం రూ.8,248 కోట్లు ఖర్చు చేసింది. రాష్ట్రానికి ఫిబ్రవరి నెలలోనే అధికంగా పన్ను ఆదాయం వచ్చింది. 2023-24లో డిసెంబర్‌లో పన్నుల ద్వారా రూ.12,609 కోట్లు ఖజానాకు రాగా ఫిబ్రవరిలో ఆ మొత్తాన్ని అధిగమించి ఏకంగా రూ.13,703 కోట్లు సమకూరాయి. కేంద్రం నుంచి గ్రాంట్ల రూపంలో ఫిబ్రవరి నెలలో రూ.1,111 కోట్లు వచ్చాయి. కాగా మార్చి 31వ తేదీనా 2023-24 ఆర్థిక సంవత్సరం ముగియనుంది.

## రైతుల సమస్యలు చూస్తే గుండె తరుక్కుపోతోంది

తెలంగాణ బ్యూరో, మార్చి 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న దుస్థితి చూస్తే గుండె తరుక్కుపోతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. గురువారం తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలో ఎండిన వరి పొలాలను పరిశీలించిన ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రైతుల పరిస్థితి చూస్తే గుండె తరుక్కుపోతోంది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు. కాంగ్రెస్ తెచ్చిన కరువు. గతేడాది ఇదే సమయానికి కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణలో అంతటా నీళ్లిచ్చింది. కేసీఆర్‌పై కోపంతోనే మేడిగడ్డకు రిపేర్ చేయించకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారు. ఢిల్లీకి హైదరాబాద్‌కు తిరగడం తప్ప రైతుల్ని పరామర్శించే తీరిక సీఎం రేవంత్‌రెడ్డికి లేకుండా పోయింది. ఇప్పటికే 200 మంది రైతులు చనిపోయారు. ఇప్పటికైనా రైతుల్ని ఆదుకోండి అని కాంగ్రెస్ సర్కార్‌ను కోరారాయన. ఎండిపోయి పంట నష్టం జరిగిన రైతులకు పరిహారం ఇవ్వాలి. ఎకరానికి పదివేలా, 25 వేలా ఎంతిస్తారో పరిహారం అంత ఇవ్వండి. అధికారం నుంచి దిగేపోయేనాటికి రైతుల కోసం కేసీఆర్ రైతుబంధు పేరిట రూ.7,000 కోట్ల రూపాయలు పెట్టారు. కానీ, అవికూడా రైతులకు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు ఆ డబ్బు చేరవేస్తోంది. ఎన్నికల టైంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇస్తామన్న బోనస్, కౌలు రైతులకు ఇస్తామన్న రైతుబంధు ఇవ్వాలి. రైతులకు అండగా మేమున్నాం. కేసీఆర్ ఉన్నారు. దయచేసి ఆత్మహత్యల్లాంటి చర్యలకు రైతులు పాల్పడొద్దు అని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

## అనుమతులు ఉన్న తుపాకులను పోలీస్ స్టేషన్లో అప్పగించాలి

### ఉత్తర్వులు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

### ఆదేశాలు జారీ చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్

వరంగల్, మార్చి 28 (తీన్మార్ న్యూస్): వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రభుత్వ అనుమతులు వున్న తుపాకులను స్థానిక పోలీస్ స్టేషన్ లో అప్పగించాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికల తేదీలను ఎన్నికల కమిషన్ ప్రకటించడంతో ఎన్నికల వేళ శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసులు తీసుకునే ముందస్తు చర్యల్లో భాగంగా ఆయుధాల చట్టాన్ని అనుసరించి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రభుత్వ అనుమతులు వున్న తుపాకులను కలిగి వున్న వ్యక్తులు, ప్రైవేట్ సంస్థలు తమ వద్ద వున్న తుపాకులను స్థానిక పోలీస్ స్టేషన్ అప్పగించాల్సిన ఉంటుంది. ఈ ఉత్తర్వులు ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన తీసుకోబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 201 అనుమతి వున్న తుపాకులు వున్నాయని, ఇందులో హనుమకొండ జిల్లా లో 131, వరంగల్ జిల్లాలో 52, జనగామ జిల్లా లో 18 అనుమతులు వున్న తుపాకులు




ఉన్నాయని పోలీస్ స్టేషన్ లో అందజేసిన ఆయుధాలను ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం తిరిగి అందజేయబడుతుందని తెలిపారు. అలాగే జాతీయ బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే భద్రతా సిబ్బంది, గార్డు డ్యూటీలో ఉన్న వారికి మినహాయింపు ఉంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

## కమ్యూనిస్టు పార్టీలనుద్దేశించి మంత్రి పొన్నం ట్విట్టర్ ట్వీట్

### సీపీఐ, సీపీఎం పార్టీలు కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి

తెలంగాణ బ్యూరో, మార్చి 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ కాంగ్రెస్, సీపీఐ పార్టీ పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. అయితే ముందు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ, కాంగ్రెస్ మధ్య పొత్తు విషయంలో ఇంకా క్లారిటీ రావడం లేదు. సీపీఐ మాత్రం మిత్ర ధర్మంగా ఒక్క ఎంపీ సీటు అయిన తమకు ప్రకటించాలని కాంగ్రెస్ ముందు డిమాండ్ పెట్టింది. కరీంనగర్, వరంగల్ ఎదో ఒక స్థానం ఇవ్వాలని కాంగ్రెస్‌ను కోరుతున్నది. కానీ కాంగ్రెస్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. కమ్యూనిస్టు పార్టీలను ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం ట్విట్టర్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ లోక్ సభ సీటుకి సంబంధించి తాజా రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా సీపీఐ, సీపీఎం పార్టీలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరుతున్నాను అని విజ్ఞప్తి చేశారు. కాగా, కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు 13 ఎంపీ స్థానాలను ప్రకటించింది. ఇంకా కరీంగనర్, ఖమ్మం, హైదరాబాద్, వరంగల్ ఎంపీ స్థానాలను పెండింగ్‌లో పెట్టింది. ఇక్కడి అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తున్నది. అయితే మంత్రి కోరికపై కమ్యూనిస్టు పార్టీలు ఏ విధంగా స్పందిస్తాయో వేచి చూడాలి.

## టీచర్ల ప్రత్యేక టెట్ నిర్వహణ డిమాండ్ రాని స్పష్టత

### టెట్ రాయడానికి ముందస్తు అనుమతి అసవరం లేదు : విద్యాశాఖ కమిషనర్

హైదరాబాద్, మార్చి 28 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయుల కోసం ప్రత్యేకంగా టెట్ నిర్వహించే అవకాశం లేదని చెప్పకనే చెప్పింది కాంగ్రెస్ సర్కార్. ఈ విషయంలో టీచర్ల నుంచి వచ్చిన డిమాండ్‌ను సర్కారు పెద్దగా పట్టించుకోలేదు. దీంతో పదోన్నతులు కావాలనుకునే టీచర్లు ప్రస్తుతం టెట్‌ను రాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్)కు సంబంధించి బుధవారం నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. రాష్ట్రంలో టెట్ నిర్వహణ కోసం మార్చి 14న నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 27 నుంచి ఏప్రిల్ 10 వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. మొదటి రోజైన బుధవారం కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తినట్టు అభ్యర్థులు చెప్పా రు. ముఖ్యంగా 2016లో జరిగిన టెట్ వివరాలు వెబ్‌సైట్‌లో కనిపించడం లేదు. అలాగే 2017 జూలై 23న జరిగిన టెట్.. 2017 డిసెంబరులో జరిగినట్టు వెబ్‌సైట్‌లో కనిపిస్తోంది. దాంతో ఈ రెండు టెట్‌లలో అర్హత సాధించిన అభ్యర్థులు ప్రస్తుతం దరఖాస్తులు చేసుకోవడంలో కొంత ఇబ్బంది పడుతున్నారు. సాధారణంగా గతంలో టెట్‌లో అర్హత సాధించినా మెరుగైన మార్కుల కోసం మళ్లీ టెట్‌ను రాస్తారు. ఇలాంటి అభ్యర్థులు గతంలో రాసిన టెట్ వివరాలను దరఖాస్తులో పేర్కొనాలి. ఈ నేపథ్యంలో ఆప్షన్లు సరిగా లేకపోవడంతో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. కాగా, ఈ ఏడాది మే 20 నుంచి




జూన్ 3 వరకు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ పద్ధతిలో టెట్ నిర్వహించనున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు టెట్ రాయడానికి ముందస్తు అనుమతి పొందాల్సిన అసవరం లేదని విద్యాశాఖ కమిషనర్ బుధవారం స్పష్టత ఇచ్చారు.

**టీచర్ల పదోన్నతులకు టెట్ తప్పనిసరి**

టీచర్లకు పదోన్నతులు కల్పించేందుకు టెట్‌లో అర్హత సాధించాలన్న నిబంధనను తప్పనిసరి చేసిన విషయం తెలిసిందే. దాంతో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) నుంచి స్కూల్ అసిస్టెంట్‌కు, స్కూల్ అసిస్టెంట్ నుంచి హెచ్‌ఎంగా పదోన్నతి పొందాలంటే టెట్‌లో క్వాలిఫై కావడం తప్పనిసరి అయ్యింది. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయ పోస్టులకు పోటీ పడే అభ్యర్థులతో పాటు ప్రభుత్వ టీచర్లు సైతం టెట్ రాయాల్సిన అవసరం ఏర్పడింది. అయితే, అభ్యర్థుల కోసం నిర్వహించే టెట్‌లో అర్హత సాధించడం కష్టంగా ఉండటంతో తమ కోసం ప్రత్యేక టెట్‌ను నిర్వహించాలని కొంత కాలంగా ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కానీ ఆ అభ్యర్థనను సర్కారు పట్టించుకోలేదు.

**తీన్మార్**
తెలుగు దినపత్రిక

## మాదిగల నినాదమే బలం

తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో అన్ని ప్రధాన పార్టీలకు మాదిగ నినాదం బలాన్ని ఇస్తూ ఊపిరి పోసేలా ఉంది. అందుకోసం రాజకీయ పార్టీలన్నీ మాదిగ నాయకత్వాన్ని దగ్గర చేర్చుకొని మాదిగల ఓటు బ్యాంకును రాబట్టే పనిలో నిమగ్నమయ్యారు. బలమైన మాదిగ నాయకత్వం కలిగిన నేతలను తమ వైపు తిప్పుకొని ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తున్నారు. మాదిగలపై ఉన్న ప్రేమ కంటే.. దక్షిణ భారత దేశంలో బలమైన శక్తిగా మాదిగలు ఉండడం. సామాజిక సమానత్వం కోసం జరుగుతున్న ఎస్సి వర్గీకరణ ఉద్యమం పుట్టింది తెలుగు రాష్ట్రంలోనే. అందుకే ఖచ్చితంగా తెలుగు రాష్ట్రాలలో మాదిగల నినాదం అన్ని పార్టీలు ఎన్నికల సమయంలో అందుకుంటున్నాయి. మాదిగలకు సముచిత గౌరవం ఇస్తామని హామీ ఇస్తూ మరిచిపోవడం. అయినా మాదిగ నాయకత్వం చెక్కుచెదరకుండా సామాజిక సమానత్వం కోసం ఎస్సి వర్గీకరణ ఎబిసిడి కోసం గట్టిగానే కృషి చేస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలు, అందులో తెలంగాణ రాష్ట్రంలో బలమైన మాదిగ నాయకత్వంలో మందకృష్ణ మాదిగ, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, తెలంగాణ మలివిడత ఉద్యమకారుడు, మాదిగ జెఎసి వ్యవస్థాపకులు పిడమర్తి రవి ప్రధానంగా ఉన్నారు. వీరితో పాటు అనేక మంది మిగతా నాయకత్వం ఉన్నప్పటికీ నిర్ణయాత్మకమైన శక్తిగా వీరి నాయకత్వం తెలంగాణ జిల్లాలన్నింటిలో ప్రధానంగా ఉన్నారు. బలమైన మాదిగ నాయకత్వమైన మందకృష్ణ మాదిగ మొదటి నుంచి ఎస్సి వర్గీకరణ కోసం నిలబడ్డారు. ఎస్సి వర్గీకరణ వల్లే సామాజిక సమానత్వం సాధించవచ్చునే నినాదంతో అనేక సామాజిక అంశాలపై, అణచివేతలపై ఆయన తన బలమైన గొంతును విన్పిస్తారు. ఎస్సి వర్గీకరణే తన అంతిమ లక్ష్యంగా ముందుకు సాగుతున్న మందకృష్ణ మాదిగ నాయకత్వాన్ని గుర్తించిన ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా ఆయన సామాజిక ఉద్యమ నాయకత్వ పటిమను చూసి ఎస్సి వర్గీకరణ కోసం చర్యలు చేపడతామని చెప్పారు. అంతకు ముందు 2014లోనూ మోడీ అధికారంలోకి తాము వస్తే వంద రోజుల్లో ఎస్సి వర్గీకరణ చేస్తామని చెప్పినప్పటికీ పదేళ్లు కావస్తున్నా చేయలేదు. గత కొన్ని రోజుల క్రితం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో మాదిగల సభకు హాజరై న్యాయం చేస్తామని చెప్పి మందకృష్ణ మాదిగను తమవైపు మద్దతుగా ఉండేటట్లు చేసుకున్నారు. మోడీ మీద ఉన్న విశ్వాసంతో మందకృష్ణ మాదిగ బిజెపికి మద్దతు తెలియజేస్తూ ఎన్నికల ప్రచారంలో మద్దతును ప్రకటిస్తూ మాదిగలను బిజెపి వైపు ఉండేలా చూస్తున్నారు. పిడమర్తి రవి సైతం మాదిగ జెఎసిని స్థాపించి మాదిగల న్యాయమైన డిమాండ్ ఎస్సి వర్గీకరణ కోసం అనేక ఉద్యమాలు చేస్తూ.. మాదిగల నిష్పత్తి ప్రకారం మాదిగలకు 12% రిజర్వేషన్ కల్పించాలని తన బలమైన గొంతును విన్పిస్తున్నారు.

ఈ మధ్యనే మాదిగల జోడో యాత్రతో క్షేత్ర స్థాయిలో తెలంగాణ వ్యాప్తంగా పర్యటించి మాదిగల్లో చైతన్యం కోసం కృషి చేస్తున్నారు. కాగా పిడమర్తి రవి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. అయినప్పటికీ మాదిగ సామాజిక నినాదాన్ని విడవకుండా అవగాహన కల్పిస్తున్నారు. విద్యార్థి ఉద్యమ నేపథ్యం, సామాజిక ఉద్యమాల్లో చురుకుగా ఉండే పిడమర్తి రవి బలమైన మాదిగ గొంతుకగా ఛలో ఢిల్లీ లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. మాదిగల డిమాండ్‌తో 17 పార్లమెంటు స్థానాల్లో పర్యటనకు సిద్ధమవుతున్నారు. తెలంగాణ గురుకులాల కార్యదర్శిగా అణగారిన వర్గాల పిల్లల అక్షర జ్ఞానం కోసం కృషి చేసి గురుకులాల ద్వారా విద్యార్థుల ప్రతిభను ఎవరెస్టు శిఖరానికి చాటి చెప్పి ప్రపంచానికి తెలియజేశారు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్. ఆయన తెలంగాణలో రాజకీయ అధికారం కోసం తన ఐపిఎస్ పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేసి బహుజన సమాజ్ పార్టీలో చేరి 2023లో తెలంగాణ శాసనసభ సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేశారు. మారిన రాజకీయ పరిణామాలు మరే ఇతర కారణాలో తిరిగి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇప్పటికే ఆయా రాజకీయ పార్టీలలో మాదిగ నాయకత్వం పని చేస్తున్నది. అయితే తెలంగాణలో ఏ పార్టీలోనూ మాదిగలకు ఇప్పటికీ సరైన ప్రాతినిధ్యం దక్కడం లేదనే భావన అసంతృప్తి ఈ సామాజిక వర్గంలో స్పష్టంగా కన్పిస్తుంది. అటువంటి తరుణంలో మాదిగలందరినీ సమీకరించాల్సిన నాయకత్వశక్తి కలిగిన నాయకులను ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల ముందు ప్రధానంగా ముందు వరుసలో నిలబెడుతున్నాయి. తరతరాలుగా సామాజిక సమానత్వానికి, అటు రాజకీయ ప్రాతినిధ్యానికి దూరంగా ఉంటున్న మాదిగ సామాజిక వర్గం. ప్రధాన నాయకుల తలో దిక్కు ఉండడం లాంటి చర్యలతో ఎంతో బలమైన సామాజిక శక్తి కలిగిన మాదిగలకు రాజకీయ దిశ కనిపించకుండా పోతుంది. మాదిగల్లో ఉన్న నిబద్ధతను, పోరాట పటిమను గుర్తించి దగ్గరకు తీసుకుంటున్న వివిధ రాజకీయ పార్టీలు.. రాజకీయ ప్రాతినిధ్యంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయి. ఏదిఏమైన ఈ సారి తెలంగాణలో పార్లమెంటు ఎన్నికలలో మాదిగల శక్తి నినాదాన్ని ఎత్తుకున్న రాజకీయ పార్టీల ఎత్తులకు మాదిగలు సరైన తీర్పును ఇవ్వాల్సిన అవసరం ఉంది.




## పుస్తకాలు పట్టే చేతులతో చీపుర్లు పట్టిస్తున్నారు

**– కిష్టారెడ్డిపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఆయాలు అయినవేళ**

పెబ్బేరు, మార్చి 28(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మున్సిపాలిటీ కిష్టారెడ్డిపేటలో గల ప్రథమిక పాఠశాలలో ఆఫీస్ మరియు తరగతి గదిలను విద్యార్థుల చేత శుభ్రం చేపిస్తున్నారు. ఉపాధ్యాయుల కంటే ముందే విద్యార్థులు వచ్చి పాఠశాల ఆవరణని శుభ్రం చేయాలి. ఒక పూట బడులు కావడంతో ఉపాధ్యాయులు ఏ టైం కు వస్తున్నారో ఏ టైం కి పోతున్నారో కూడా తెలియటం లేదు. కొన్ని పాఠశాలల్లో చదువుకోవాల్సిన పిల్లల చేత ఉపాధ్యాయులు పెట్టి చాకిరి చేయించుకుంటున్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్నట్టు కాదు, నేటి బాలలే రేపటి ఆయాలు అన్నట్టు ఉపాధ్యాయులు వ్యవహరిస్తున్నారు.



## అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత



పాలకవీడు, మార్చి 28(తీన్మార్ న్యూస్): దామరచర్ల గ్రామానికి చెందిన కందుల సైదిరెడ్డి సూచనల మేరకు పాలకవీడు మండలం మహంకాళి గూడెం గ్రామానికి చెందిన నన్నేపంగు మారతమ్మ భర్త ఆనందరావు తక్కువ ధరకు పి డి ఎస్ (పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ స్కీమ్) బియ్యం ను కొనుగోలు చేసి తన ఇంటిలో పోగుచేసి గురువారం సాయంత్రం సమయము లో దామరచర్ల కు చెందిన చన్నబోయిన చంద్రశేఖర్ టిఎస్05 ఎఫ్టి 9138 నంబరు గల ట్రాక్టర్ లో బియ్యం ను అక్రమంగా తరలిస్తుండగా లోకసభ ఎన్నికల భాగంగా విధులు ఎస్సై లక్ష్మీనరసయ్య గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో వాహనాలు తనికీ లో బాగంగా పట్టుబడి చేసి 8 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ను స్వాదీనం చేసి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

## బార్ అసోసియేషన్ ఎన్నిక

నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, మార్చి 28(తీన్మార్ న్యూస్): నారాయణపేట బార్ అసోసియేషన్ కు నూతనంగా ఈ రోజు ఎన్నికలలో ఎన్నుకున్న నూతన కార్యవర్గాన్ని అంబేద్కర్ యువజన సంఘం, మక్తల్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగినటువంటి ఎన్నికలలో నారాయణ పేట జిల్లా సీనియర్, జూనియర్, సివిల్ కోర్టు, జిల్లా కోర్టు అడ్వకేట్స్ ఈ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

అధ్యక్షునిగా సీనియర్ అడ్వకేట్ దామోదర్ గౌడ్, మల్లికార్జున్ అడ్వకేట్, రఘువీర్ యాదవ్, అడ్వకేట్ పోటీలో నిలవగా, జనరల్ సెక్రెటరీగా సీనియర్ అడ్వకేట్ చెన్నారెడ్డి, మరియు కోశాధికారిగా సీనియర్ అడ్వకేట్ ఆడేం శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడి పదవికి జరిగిన ఎన్నికలో సీనియర్ అడ్వొకేట్ దామోదర్ గౌడ్ విజయం సాధించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ నారాయణపేట జిల్లా నూతన కార్యవర్గాన్ని అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ అధ్యక్షులు కె. కురుమయ్య, మాజీ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జె.నర్సిములు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి దళిత ప్రజానీకం వివిధ రకాల కేసులకు పక్షపాతంగా వ్యవహరించకుండ దళితులకు అండగా నిలవాలని ఈ నూతన కార్యవర్గాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ హన్మేష్, నవీన్, రాజశేఖర్, కే.నరసింహులు, కురుమయ్య గౌడ్, కృష్ణ గౌడ్, రవికుమార్, కాళేశ్వర్, శ్రీకాంత్, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## బాల్ రెడ్డి ని పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్



రాజాపేట, మార్చి 28(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు కాయితి బాల్ రెడ్డి తల్లి దశదినకర్మ సంతాప కార్యక్రమంలో బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ పాల్గొని పరామర్శించారు. గురువారం జాల గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలోఆయన పాల్గొని నివాళులు అర్పించారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్, జిల్లా నాయకులు రచ్చ శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు, శంకర్ దాచేపల్లి శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే యూత్ కాంగ్రెస్ లక్ష్యం

**– హుజూర్నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ గౌడ్**



గరిడేపల్లి, మార్చి 28(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచనతో, గరిడేపల్లి మండల యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ బచ్చలకూరి కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో గరిడేపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశలో హుజూర్నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడపు మహేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంల మహేష్ గౌడ్ మాట్లాడుతూ త్వరలో జరిగే లోక్ సభ ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ పాత్ర కీలకం అని, నల్లగొండ పార్లమెంట్ పరిధిలో మంత్రి ఉత్తమ్ సహకారంతో భారీ మెజార్టీ సాధించడంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలని, తద్వారా ఈ దేశానికి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే మన యూత్ కాంగ్రెస్ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బత్తిని రాంబాబు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు గుండు అశోక్, నరేష్, సుధాకర్, శ్రీను యాదవ్, గిరి, బాజీ, అశోక్, సాయి, వెంకట్, నర్సింహారావు, సతీష్, శ్రీను, దిలీప్, రామకృష్ణ, బుచ్చిబాబు, రవి, వెంకటేష్, నర్సయ్య, నాగరాజు, సాయి, చోటు, సతీష్ మరియు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హుజూర్నగర్ బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి సుంకర ప్రదీప్తి



నేరేడుచర్ల, మార్చి 28(తీన్మార్ న్యూస్): హుజూర్నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మార్చి 21న జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల లో నేరేడుచర్లకు చెందిన న్యాయవాది సుంకర ప్రదీప్తి నూతన హుజూర్నగర్ బార్ అసోసియేషన్లో సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికై ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజూర్నగర్ బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా ప్రచారం పై నిఘా పెంచాలి

**– సోషల్ మీడియా ట్రాకింగ్ కేంద్రం ప్రారంభం**
**– సోషల్ మీడియా ముందస్తు అనుమతులు తప్పని సరి**
**– జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్**




గరిడేపల్లి, మార్చి 28(తీన్మార్ న్యూస్): జిల్లాలో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు, వార్తలపై గట్టి నిఘా పెంచామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ నందు సోషల్ మీడియా ట్రాకింగ్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ బిఎస్ లత తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, ఇన్ స్టాగామ్, వాట్సప్, యూ ట్యూబ్, ట్విట్టర్ తదితర సామాజిక మాధ్యమాల్లో ప్రచారం ఎక్కువగా వస్తున్నందున ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఏర్పాటు చేసిన కేంద్రం ద్వారా సోషల్ మీడియా ఐటమ్స్ పై ఎప్పటికప్పుడు ట్రాకింగ్ చేస్తూ తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తదుపరి ఏర్పాటు చేసిన కేంద్రం ద్వారా ముందుగా అనుమతులు పొందాలని కలెక్టర్ సూచించారు. ఫిర్యాదుల కేంద్రం నుంచి యంత్రాంగం ఇంటర్నెట్ బేస్డ్ మీడియాలలో వచ్చే ఎన్నికల ప్రచారాలపై పర్యవేక్షణ చేయడం జరుగుతుందని వివరించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై సోషల్ మీడి యాలో వచ్చే వాటిని పరిశీలనలో తీసుకొని చర్యలు తీసు కుంటామని తెలిపారు. తదుపరి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సిఇఓ అప్పారావు, డి.పి.ఆర్.ఓ రమేష్ కుమార్, డి.ఈ మల్లేశం, ఏ.ఓ సుదర్శన్ రెడ్డి, ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాస రాజు, సోషల్ మీడియా ట్రాకింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తి



**– ఓటు హక్కు వినియోగించుకున్న ఆత్మకూర్ మున్సిపల్ మండల ప్రజా ప్రతినిధులు**

ఆత్మకూర్, మార్చి 28(తీన్మార్ న్యూస్): స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని రెవెన్యూ డివిజన్ అధికారి ఆర్డీవో కార్యాలయంలో గురువారం రోజు తమ ఓటు హక్కును వినియోగించుకున్న ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి యాదవ్, వైస్ చైర్పర్సన్ విజయభాస్కర్ రెడ్డి, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, జడ్పిటిసి శివరంజని, కౌన్సిలర్లు మహేశ్వరి, అశ్విన్, కుమార్, చెన్నయ్య, పోషన్న, మండ్ల రామకృష్ణ, తబసీన్ నాగలక్ష్మి, ఆయా గ్రామాల ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# డెక్కన్ సిమెంట్స్ కర్మాగారం లో ఆరోగ్యము మరియు పారిశుధ్యం పై అవగాహన సదస్సు





పాలకవీడు, మార్చి 28(తీన్మార్ న్యూస్): గురువారం నాడు సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం, భవానిపురం డెక్కన్ సిమెంట్స్ కర్మాగారంలో సంస్థ యాజమాన్య పర్యవేక్షణలో సమీప గ్రామాల మహిళలకు మరియు పాఠశాల విద్యార్థినులకు కర్మాగారం పాఠశాల ఆడిటోరియంలో ఆరోగ్యము,

పరిశుభ్రత మరియు పారిశుధ్య అవగాహన సదస్సును సంస్థ వైస్ ప్రెసిడెంట్ యన్.శ్రీనివాస రాజు మరియు చీఫ్ జనరల్ మేనేజర్ యస్.నాగ మల్లేశ్వర రావ్ ప్రారంభించి ఆరోగ్యం ప్రాముఖ్యత గురించి తెలిపారు. ఇట్టి అవగాహన కార్యక్రమానికి నేరేడుచర్ల ప్రభుత్వ వైద్యులు పి.నాగిని విచ్చేసి సంభందిత విషయాల పైన మహిళలకు, విద్యార్థినులకు విలువైన ఆరోగ్య సంరక్షణ పద్ధతుల మీద మరియు పారిషధ్యం పై అవగాహన కలిగించారు. అనంతరం అవగాహన సదస్సులో పెద్దయెత్తున పాల్గొన్న 200 మంది మహిళలు, విద్యార్థినులకు ఐరన్, క్యాల్షియం వంటి విలువైన విటమిన్లు, స్యానిటరీ లిక్విడ్, ప్యాడ్స్, సబ్బులు, న్యాప్కిన్స్, డెట్టాల్ లాంటి స్యానిటేషన్ వస్తువుల తో కూడిన ఆరోగ్య సంరక్షణ కిట్లను పంపిణీ చేశారు.

# గ్రామాలలో మంచినీటి సమస్య పై జాగ్రత్త చర్యలు చేపట్టాలి

## – ఎంపీడీవో సద్గుణ



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 28(తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దమందడి మండలంలోని వివిధ గ్రామాలలో ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో మంచినీటి సమస్య లేకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఎంపీడీవో సద్గుణ, ఎంపీఓ శ్రీరాంరెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలలో మంచినీటి సమస్య లేకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామపంచాయతీ సంబంధించిన నీటి బోర్లను, మరియు చేతి పంపులను, మరమ్మత్తులను చేసి గ్రామాలలో మంచినీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో సద్గుణ అన్నారు. మంచినీటి సమస్య ఉన్న గ్రామాలలో ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలని అన్నారు. లేదంటే రైతు బోర్లు లీజుకు తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో త్రాగునీరు వృధా కాకుండా లీకేజీ దగ్గర మరమతుల చేపట్టాలన్నారు. అదేవిధంగా నర్సరీలలో మొక్కలు ఎండకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలి అన్నారు. ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలి అన్నారు. కూలీలు ఎండాకాలం ఉండడంతో ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు ఉపాధి హామీ కూలీలు పని చేయాలని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలి అన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు అన్నారు. ఈ కార్యక్రమంలోని పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# రామన్నపేట మండల ఎంపీపీ రాజీనామా

## – జెడ్పీ సీఈవో కి రాజీనామా పత్రం అందజేత

రామన్నపేట, మార్చి 28(తీన్మార్ న్యూస్): రామన్నపేట ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి మండల ప్రజా పరిషత్ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని భువనగిరి జిల్లా జెడ్పీ సీఈవో కి అందజేశారు. తన రాజీనామాను సానుకూలంగా స్పందించి ఆమోదించినట్లు సమాచారం. తన రాజీనామా కి కారణం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలుగా నాలుగున్నర సంవత్సరాలు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో తన వంతు కృషిగా మండలంలో చాలా అభివృద్ధి పనులు చేయగా, మొన్న జరిగిన మండల ప్రజా పరిషత్ సమావేశంలో అధికార పార్టీ ఎంపీటీసీలు తనపై దుష్ప్రచారం చెసి ఒక బీసీ మహిళ అని చూడకుండా తనను ఎగతాళి చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనంపల్లి ఎంపిటిసి వేమవరపు సుధీర్ బాబు, సూరారం ఎంపీటీసీ దోమల సతీష్ యాదవ్,



మునిపంపుల ఎంపిటిసి గాదె పారిజాత, రామన్నపేట ఎంపీటీసీ-1 గోరిగే నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎంఏ మజీద్ ఏకగ్రీవ ఎన్నిక



రామన్నపేట, మార్చి 28(తీన్మార్ న్యూస్): రామన్నపేట కోర్టు అవరణంలోన్ బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడిగా ఎంఏ మజీద్, ఉపాధ్యక్షుడిగా గాలి లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా కేమ రామదాసు, సహాయ కార్యదర్శిగా దంతూరి సత్తయ్య, లైబ్రరీ కల్చరల్ సెక్రటరీగా సుక్క శ్రవణ్ కుమార్, కోశాధికారిగా మామిడి వెంకట్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సంగిశెట్టి బాలరాజు, నోముల స్వామి, బి దినేష్ కుమార్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల అధికారి పంతంగి శోభన్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పి యాదగిరి, స్వామి, యాపాల కృష్ణారెడ్డి, కంపాటి యాదగిరి, దూసర్ల



నరేంద్ర రావు, పంతంగి శోభన్ బాబు, జినుకల ప్రభాకర్, ఉయ్యాల హనుమంతు గౌడ్, బాసరాజు అశోక్ కుమార్, నకిరేకంటి మొగులయ్య, బర్ల డేవిడ్, పాల్వంచ జగతయ్య, యాదసు యాదయ్య, ఏళ్ల శ్రీశైలం, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి చేసింది కాబట్టే రాజీనామాకు సిద్ధమైయ్యారు

## – దుబ్బాక ఎంపీటీసీ మాదూరి జ్యోతి రామచంద్రరావు

రామన్నపేట, మార్చి 28(తీన్మార్ న్యూస్): ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి మండల పరిషత్ నిధులను దుర్వినియోగం చేసి అధికారాన్ని అడ్డం పెట్టుకొని నిధులను మొత్తం కూడా సభ్యుల తీర్మానాలు, ప్రోసిడింగులు లేకుండానే పనులు చేసి, పనులు చేయని వాటికి కూడా చేసినట్లుగా సృష్టించి డబ్బులను దుర్వినియోగం చేశారని ఆమే చేసిన అవినీతిపై చర్చ జరపాలని మండల పరిషత్ సమావేశంలో సభ్యులందరం కోరామని దుబ్బాక ఎంపీటీసీ మాదూరి జ్యోతి తెలిపారు. ఆమె పట్ల ఎంపీటీసీ సభ్యులు ఎవరు కూడా దురుసుగా మాట్లాడిన దాఖలాలు లేవు అని 30వ తేదీన అవిశ్వాసంలో బలం నిరూపించుకోవడం కోసం బలం లేక, తన తప్పులు బయటపడతాయనే సాకుతోనే రాజీనామాకు సిద్ధమైందని రాజీనామా లేఖలో ఎవరి ఒత్తిడి లేకుండా



వ్యక్తిగత కాలంలో రాజీనామా చేశానని చెబుతూనే అధికారం పార్టీ ఎంపీటీసీలు ఇబ్బందుల గురి చేశారని చెప్పడం సమంజసం కాదని ఆమె అన్నారు.

# బిఆర్ఎస్ కు ఓటు వేసే మురిగిపోయినట్లే

- ఖాళీ కుండలతో అభివృద్ధి చేయలేమన్న కాంగ్రెస్ కు ఓటేస్తే మరోసారి మోసపోయినట్లే
- తనను గెలిపిస్తే భువనగిరి ఆస్తులు పెరిగి తన ఆస్తులు తగ్గుతాయి
- మీడియా సమావేశంలో భువనగిరి బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ విమర్శ

రాజాపేట, మార్చి 28(తీన్మార్ న్యూస్): వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఖాళీ కుండలతో అభివృద్ధి చేయలేమన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మరోసారి ప్రజలు మోసపోవద్దని, టిఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే మురికిపోయినట్లేనని గత మోడీ ప్రభుత్వ హయాంలో భువనగిరి పార్లమెంటుకు ఎంపీగా ఉండి రూ.9,000/- కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టిన బిజెపి పార్టీకి ఓటేసి తనను గెలిపించాలని, మూడోసారి ముచ్చటగా మోదీని ప్రధానిని చేసుకునే అదృష్ట కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ ఓటర్లు తమ వంతు బాధ్యత నెరవేర్చి భాగస్వామ్యం కావాలని బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కోరారు. గురువారం రాజాపేట లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు టిఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన తర్వాత మొదటిసారిగా రాజాపేట లో ఆయన మీడియా సమావేశం నిర్వహించి సంతోషం వ్యక్తం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలు భువనగిరి అభివృద్ధికి జరిగే ఎన్నికలని ఈ విషయాన్ని ప్రజలు గుర్తించి భువనగిరి ఎంపీగా బిజెపి అభ్యర్థి నైనా తనను గెలిపించాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని గెలుపు అందుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ఎంటి లేని గ్యారెంటీలను అమలు చేయకపోగా వందరోజుల సమయం పూర్తి అయిన తర్వాత ఖాళీ కుండలు ఉండగా అభివృద్ధి సాధ్యం కాదని చేతులెత్తేయడం న్యాయం కాదన్నారు. రెండోసారి కాంగ్రెస్ మాటలకు ప్రజలు మోసపోయే పరిస్థితిలో లేరని కష్టాలు కొని తెచ్చుకోరని చెప్పారు. ప్రస్తుతం 20% పంటలు ఎండిపోగా తాగునీటి సమస్య నిరుద్యోగ మృతి లేకపోవడం కూలీలకు రూ.12,000 మహిళలకు రూ.2500 లాంటి అనేక హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయకపోవడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఆలేరు నియోజకవర్గాన్ని మంజూరైన మెడికల్ కాలేజీని తరలించే ప్రయత్నం చేయగా బిజెపి ప్రతిఘటించడంతో వెనక్కి తగ్గిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు మెడికల్ కాలేజీ పనులను మొదలు పెట్టకపోవడం పట్ల ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారని బూర ఆరోపించారు. అభివృద్ధి శూన్యంగా ఉన్న ఆలేరులో సాగునీరు తెస్తామని చెప్పి ప్రజా ప్రతినిధులు గద్దెనెక్కిన తర్వాత విస్మరించారని, గెలిచిన వెంటనే తాను సాగునీటి కోసం నిరంతరం పోరాటం చేసి సాధించి తీరుతానని చెప్పారు. చెప్పింది చెప్పినట్లుగా విశ్వకర్మ యోజన రాష్ట్ర కన్వీనర్ గా ఉన్న తాను ఒకటిన్నర లక్షల మందికి భువనగిరి, చిట్యాల, నల్లగొండలో శిక్షణ18 వృత్తుల వారికి ఇస్తున్నట్లు, భవిష్యత్తులో



వారు ఆత్మవిశ్వాసంతో జీవించగలుగుతారని వివరించారు. గతంలో ఎంపీగా తాను రూ.9,000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టినట్లు దీంతో అందరివాడుగా తనను ప్రజలుచెప్పడం పట్ల తనకెంతో సంతోషంగా ఉందని, భువనగిరికి ఎంఎంటీఎస్ లేక మెట్రో రైలును తప్పకుండా తెప్పించి తీరుతానని ఆయన హామీ ఇచ్చారు. రిజర్వాయర్ల విషయంలో రైతుల అసంతృప్తిగా ఉన్నారని వాటిని అమలు చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తాననిఆయన అన్నారు. యోగ వర్సిటీని భువనగిరిలో ఏర్పాటు చేయనున్నట్లు, యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక నిర్మాణాలను భువనగిరి పార్లమెంటు పరిధిలో చర్యలు తీసుకోనున్నట్లు ఆయన హామీ ఇచ్చారు. తాను క్యాష్ అండ్ క్యారీ మనిషిని కాదని బిజెపికి ఓటేస్తే భువనగిరి ఆస్తులు పెరుగుతాయని తన ఆస్తులు తగ్గుతాయని స్పష్టం చేశారు. తాను ప్యారాచూట్ నాయకుని కాదని మిగతా పార్టీల నాయకులనిదేశించి ఆయన మాట్లాడారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా బిజెపికి ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాజపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్, రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, పాల చైర్మన్ గాండ్ల నర్సింగరావు, దాచేపల్లి శ్రీనివాసులు, మేకల రమేష్, నరేష్, దిద్ది సత్యనారాయణ, బూరుగు శేఖర్ రెడ్డి, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీనివాసులు, గణేష్ నాయక్, రంగ నరేష్ తదితరులున్నారు. అనంతరం చింతల కోటయ్య కూతురు వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. మాజీ మండల పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి తల్లి దశదిన కర్మ సంతాప కార్యక్రమంలో బూర నర్సయ్య గౌడ్ పాల్గొని నివాళులు అర్పించారు.

# సిబ్బందే......దొంగలు

- విద్యార్థుల పొట్టకాడి బుక్కను దొంగతనం
- బీసీ గురుకుల వంట వార్పు సిబ్బంది తీరు
- ఎన్ని సార్లు పిర్యాదులు చేసిన ఫలితం శూన్యం
- ఇప్పటికైనా న్యాయం జరిగేనా...?

నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 28(తీన్మార్ న్యూస్): వస్తువులు కాపాడాల్సిన సిబ్బందే బాధ్యతలు మరిచి దొంగలు గా మారారు. నల్లగొండ పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలో పిల్లలకు చెందిన సరుకులను వంట చేసేవాళ్లు ప్రతిరోజూ తీసుకొని పోతున్నారు. ఈ విధంగా తీసుకుపోతున్నారని ఒక సామాజిక కార్యకర్త ఆర్సిఓ షకీనా కు ఫోన్ వాట్సప్ లో దృశ్యాలు పెట్టీ సమాచారం తెలుపగా ఈ విషయమై సంబంధిత ఉద్యోగులను విచారించి తగు న్యాయం చేస్తారని, పిల్లలకు చెందాల్సిన సరుకులోని సామాగ్రిని ప్రతిరోజు ఈ విధంగా తీసుకుపోవడం వలన పిల్లల యొక్క నోటికాడి బుక్కాను దౌర్జన్యంగా తీసుకొని పోతున్నారు. ఈ విషయాన్ని ప్రత్యేకంగా జిల్లా స్థాయిలో ఉన్న ఆర్సిఓ సామాజిక కార్యకర్త ఆకస్మికంగా తనిఖీ





చేసి వారిని పట్టుకోనీ ఫోటోలు, వీడియోలు తీసి పంపించారు. ఇట్టి విషయాన్ని విద్యార్థులు డి డబ్ల్యూ ఓ కు ఎన్నో సార్లు కంప్లైంట్ చేసిన కూడా ఈ విషయాన్ని పట్టించుకోవడంలేదని, మౌఖికంగా చెప్పారు. దీనిపై సీరియస్ వారి పైన చర్యలు తీసుకో వాలని ఒక సామాజిక కార్యకర్త కోరారు.

ప్రతి గురుకుల పాఠశాలలో మరియు వసతి గృహాలలో ప్రత్యేకంగా తప్పనిసరిగా విద్యార్థులకు సూచనలు సలహాలు కాంప్లెన్స్ బాక్స్ లు జిల్లా స్థాయి అధికారి పర్యవేక్షణ లో తప్పనిసరిగా నిర్వహించాలి. వాటి నిర్వాహణ ఆర్సిఓ సమక్షంలోనే జరగాలి కానీ ఈ విధంగా చేయకపోవడం వలన బి డబ్ల్యు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తూ మరియు ఆ సిబ్బందితో కూడా కలుపుకొని పిల్లల యొక్క సరుకులను దుర్వినియోగం పాలు చేస్తున్నారని, కావున వీరిపై శాఖ తీసుకోవాలని కోరారు. ఈ విధంగా చేసిన సిబ్బంది యొక్క ఏజెన్సీ ని బ్లాక్ లిస్ట్ లో పెట్టీ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

# పోలీస్ స్టేషన్‌లో వ్యక్తి వీరంగం.. ఫర్నీచర్ ధ్వంసం




హైదరాబాద్ : కామారెడ్డి జిల్లా రామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో మద్యం మత్తులో ఓ వ్యక్తి వీరంగం సృష్టించాడు. పీఎస్‌లోని ఫర్నీచర్ ధ్వంసం చేశాడు. రవి అనే వ్యక్తి మద్యం సేవిస్తూ తమని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తల్లిదండ్రులు రవిపై పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టారు. తల్లిదండ్రుల ఫిర్యాదుతో మద్యం మత్తులో ఉన్న రవిని పోలీసులు స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో రవి స్టేషన్‌లో నానా హంగామా సృష్టించి పలు వస్తువులను ధ్వసం చేశాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# భక్తుల సౌకర్యార్థం మ్యాట్ బహుకరణ




రామన్నపేట, మార్చి 28(తీన్మార్ న్యూస్): ఎండాకాలం దృష్టిలో పెట్టుకుని వెల్లంకి శివాలయానికి భక్తులు గర్భగుడి చుట్టూ ప్రదక్షిణ చేసే సమయంలో ఎండలు బాగా ఉన్నందువల్ల ప్రదక్షణ సమయంలో భక్తులు కాళ్లు కాలీ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెల్లంకి గ్రామానికి చెందిన దొమ్మాటి లింగారెడ్డి- సంధ్యా దంపతులు భక్తుల సౌకర్యార్థం మ్యాటును బహుకరించారు. ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ అధ్యక్షులు వనం సత్తయ్య, సభ్యులు గంజి రంగయ్య, తాటిపాముల స్వామి, పోచబోయిన జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికలను నడిపిస్తున్నది ఈసీ కాదు ఈడీ..
## మండిపడ్డ మన్నె క్రిశాంక్




హైదరాబాద్ : లోక్‌సభ ఎన్నికలను నడిపిస్తున్నది ఈసీ కాదు ఈడీ(ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) అని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ మండిపడ్డారు.
తెలంగాణ భవన్‌లో మన్నె క్రిశాంక్ మీడియాతో మాట్లాడారు.
లోక్‌సభ ఎన్నికల సమయంలో కవితను అరెస్టు చేసి జైల్లో పెట్టారు. బీఆర్ఎస్ పార్టీని, కేసీఆర్‌ను ఎన్నికల సమయంలో ఒత్తిడికి గురి చేయాలనే ఉద్దేశంతో అరెస్టు చేశారు. తెలంగాణకు ఏం చేయలేదనే విషయాన్ని బయటకు రానివ్వకుండా, ఎవర్నీ అడగనివ్వకుండా మోదీ చేశారు. ఇవాళ మీడియాలో మొత్తం ఈడీ, సీబీఐ అరెస్టులపైనే చర్చ జరుగుతుందన్నారు.
కశ్మీర్ నుంచి కేరళ వరకు ఈడీ, సీబీఐ కేసులతో మోదీ ప్రతిపక్షాలను భయపెట్టిస్తున్నారని మన్నె క్రిశాంక్ ధ్వజమెత్తారు. ఆప్ నాయకుడు, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారు. దీంతో ఢిల్లీ, పంజాబ్‌లో ఇదే చర్చ. ఆప్ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేకపోతోంది. నిన్న కేరళ సీఎం పినరయి విజయన్ కుమార్తెకు ఈడీ నోటీసులు జారీ చేశారు. ఆర్జేడీ నాయకుడి మీద ఈడీ దర్యాప్తు చేస్తున్నారు. మహారాష్ట్రలో శివసేన అభ్యర్థి నామినేషన్ వేసిన కొద్ది గంటల్లోనే ఈడీ నోటీసులు వచ్చాయి. తమిళనాడులో డీఎంకే నాయకుడు రాజా మీద పాత కేసులో సీబీఐ వారు చాలెంజ్ చేశారు. ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన కూడా మళ్లీ తిరిగి కేసులను బయటకు తీసుకొస్తున్నారు. తృణమూల్ కాంగ్రెస్ నేత మహువా మొయిత్రాపై కూడా ఈడీ నోటీసులు.. ఒక వైపు ఎన్నికల ప్రచారాం చేయాలా..? మోదీ విచారణలో పాల్గొనాలా..? ఈడీ వాళ్లేమో ఢిల్లీకి రావాలని పిలుస్తున్నారు. సమయం వృథా చేయాలని మోదీ చేస్తున్నారు. కశ్మీర్‌లో ఫారుక్ అబ్దుల్లాకు కూడా ఈడీ నోటీసులు జారీ చేశారు. కశ్మీర్ నుంచి మొదలుకుంటే కేరళ వరకు ఈడీ నోటీసులే. డజన్‌కు పైగా రాష్ట్రాల్లో ఈడీ కేసులు, దర్యాప్తులు.. లోక్‌సభ ఎన్నికలు నడుస్తుంటే.. ఈడీ, సీబీఐలపేనే చర్చ తప్ప.. మోదీ పాలనపై చర్చ లేదు. ఈ పదేండ్లలో రైతులు, పేదలను మోదీ పట్టించుకోలేదు అని మన్నె క్రిశాంక్ ధ్వజమెత్తారు.
బండి సంజయ్ 10వేల కోట్ల అవినీతి అంటాడు, ఈడీ నేమో 100 కోట్ల స్కాం అంటుంది. సుజనా చౌదరీ 6000 కోట్ల బ్యాంక్ స్కాం అని చెప్పిన ఈడీ.. మరి ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. వారికీ లొంగితే అరెస్టులు, ఈడీ దాడులుండవు. ఎవరు ప్రచారం చేయద్దు.. ఈడీ ఆఫీసుల చుట్టూ తిరగాలి. సమస్యల గురించి ఎన్నికల్లో చర్చకు రాకుండా ఉండాలని ఈడీ దాడులు చేస్తున్నారు అని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారు. మా నాయకుడుని ప్రచారం చేయనీయకుండా చేయాలని చూస్తున్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలుకు అన్నీ వివరిస్తాం. బీజేపీ ఓడిపోనుంది అందుకే రాష్ట్రాలలో ఉన్న నాయుకులు పైన దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు మన్నె క్రిశాంక్.

# అక్రమార్కుల తాట తీస్తున్న కరీంనగర్ ఖాకీలు

కరీంనగర్: కరీంనగర్ జిల్లా నేతలకు కొత్త చిక్కులు వెంటాడుతున్నాయి. పోలీసుల నుండి తప్పించుకోవాలంటే అధికార పార్టీలో చేరితే సేఫ్ అవుతామని భావించినప్పటికీ లాభం మాత్రం ఉండడం లేదు. నేరం చేశారని డాక్యుమెంట్ల ద్వారా తేలితే చాలు క్రిమినల్ కేసులు నమోదు చేయడానికి వెనకాడేది లేదని కుండబద్దలు కొడుతున్నారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని వివిధ స్టేషన్లలో మూడు కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో నిందితులను అరెస్ట్ చేయగా కోర్టు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది.కరీంనగర్ సమీపంలోని చింతకుంటలో పామ్ రాజ్ దేవరాజ్ కు 106 ఎకరాల 8 గంటల వ్యవసాయ భూమి ఉండేది. ఈ భూమిని విక్రయించుకోగా 20 గుంటల స్థలం మిగిలి ఉంది. అయితే ఈ భూమికి సంబంధించి రెవెన్యూ రికార్డుల్లో పట్టాదారు పేరు మారిపోయి న్యాలమడుగు చిన వీరయ్య పేరు చేరింది. అయితే చింతకుంట సర్పంచ్ గా వ్యవహరించిన పిట్టల రవిందర్ వీరయ్య అనే పేరుగల మరో వ్యక్తి కొడుకు రాజయ్య పేరిట తప్పుడు విరాసత్ చేయించారు. ఇందుకు అప్పుడు ఎమ్మార్వోగా ఉన్న మోహన్ రెడ్డి కూడా పిట్టల రవిందర్ కు సహకరించారు. రెవెన్యూ రికార్డుల్లోకి రాజయ్య పేరిట భూమి బదలాయింపు ప్రక్రియ పూర్తికాగానే 2009లో ఆదిరెడ్డి పేరిట మార్చి 2010లో పిట్టల రవిందర్ తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. బాధితుడు దేవిదాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడు పిట్టల రవిందర్ ను కోర్టులో హాజరు పర్చగా 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది.తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మొగిలిపాలెం గ్రామంలోని ఓ భూమిని పలువురికి విక్రయించిన కేసులో కార్పోరేటర్ భర్త ఆకుల ప్రకాష్ ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. తొమ్మిద్రు నర్సింహారావు వద్ద 1998 లో ప్లాటును కొనుగోలు చేశాడు. నర్సింహారావు 1998 లో సర్వే నంబర్ 159/ఈ లో 10 గుంటలు , 161/ఈ లో 09 గుంటలు . 162/ఈ లో 14 గుంటలు మొత్తం 33 గుంటలు కరీంనగర్ జిల్లా వల్లంపహాడ్ లో గల భూమిని ఖరీదు చేసి ప్లాట్ లుగా విభజించి పలువురికి విక్రయించగా సంపత్ కొనుగోలు చేశాడు. ఈ భూమికి పంబంధించిన తప్పుడు 'విక్రయ దస్తావేజు రిజిస్ట్రేషన్ చేయించుకుని, కరీంనగర్ గోదాం గడ్డకు చెందిన అబ్దుల్ హాఫీజ్ కు 33 గుంటలు గుత్తాగా విక్రయించారు. అందులో సర్వే నెంబర్ 159/ఈ లో గల 10 గుంటల భూమిని కరీంనగర్ హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన 7వ డివిజన్ కార్పోరేటర్ భర్త ఆకుల ప్రకాష్ పేరిట రిజిస్ట్రేషన్ చేశాడు. ఈ భూమిలో 3 గుంటలు , కరీంనగర్ కట్టరాంపూర్ కు చెందిన ఉప్పు సురేష్ కు, కరీంనగర్ వావిలాలపల్లికి చెందిన కట్ట రమ్యలు తక్కువ ధరకు కొనుగోలు చేసి అసలు విక్రయదారులను భూమిలో?కి రానివ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు.బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్ కేసు నమోదు చేసి నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి దుర్బుద్ధితో భూమిని కాజేయాలని ప్రయత్నించిన, అందుకు సహకరించిన ఐదుగురిపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో కార్పోరేటర్ భర్త ఆకుల ప్రకాష్ ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చగా 14 రోజుల పాటు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. కాంగ్రెస్ లో చేరుతే.. కేసుల నుంచి బయట పడుతారని పలువురు నేతల భావిస్తున్నారట. కానీ.. కండువా మార్చుకున్న.. చట్టం పని.. చట్టం చేస్తుందని పోలీసులు చెబుతున్నారు. భూ మాఫియా పై పోలిసుల చర్యలు తీసుకోవడంతో నగర ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# భర్తను కట్టేసి కొట్టి చంపిన భార్య.. కరీంనగర్‌లో ఘటన

హైదరాబాద్ : కరీంనగర్‌లో దారుణం చోటు చేసుకుంది. కట్టుకున్న భర్తను భార్య కట్టేసి కొట్టడంతో మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్‌లో చోటు చేసుకుంది.
స్థానికుల కథనం మేరకు.. కరీంనగర్ ప్రభుత్వ దవాఖానలో పని చేస్తున్న రోహిణి అనే మహిళ భర్తతో తరచూ గొడవ పడుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మరోసారి ఇద్దరి మధ్య గొడవ తలెత్తడంతో రోహిణి భర్తను కట్టేసి తీవ్రంగా హింసించడంతో గురువారం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# పార్లమెంట్ నియోజకవర్గానికో జిల్లా!..
## మళ్లీ తెరపైకి జిల్లాల పునర్వ్యవస్థీకరణ




హైదరాబాద్: రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. ప్రభుత్వం ఈ అంశంపై అధ్యయనం చేసేందుకు జ్యుడీషియల్ కమిషన్ వేయాలని భావిస్తున్నట్టు సోషల్ మీడియాలో ప్రచారం మొదలైంది.
ఆంధ్రప్రదేశ్ తరహాలో పార్లమెంట్ నియోజకవర్గాలను ప్రాతిపదికగా తీసుకోవాలని భావిస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సైతం గతంలో జిల్లాలను పునర్వ్యవస్థీకరిస్తామని వ్యాఖ్యానించారు. ఈ లెక్కన ప్రస్తుతం 33గా ఉన్న జిల్లాల సంఖ్య దాదాపు తగ్గిపోతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 17 పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయి. రెండు, మూడు అటూఇటుగా 20 వరకు జిల్లాలు ఏర్పాటు చేయొచ్చని చర్చ జరుగుతున్నది. అంటే కనీసం 13–15 జిల్లాల విలీనం తప్పదన్నమాట. దీంతో కొత్త జిల్లాలు కేంద్రంగా సవ్యంగా సాగుతున్న పాలన మళ్లీ దెబ్బతింటుందన్న ఆందోళన మొదలైంది. ఏ జిల్లా ఉంటుంది? ఏ జిల్లా పోతుంది? అని ప్రజల్లో ఆందోళన మొదలైంది. మరోవైపు జిల్లాల సంఖ్యను కుదిస్తే అనేక కొత్త సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సమయం, డబ్బు వృథా అవడంతోపాటు ఉద్యోగులు, నిరుద్యోగులు, ప్రజలకు నష్టం కలుగుతుందని స్పష్టం చేస్తున్నారు.
ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం ప్రతిపాదికన ఒక్కో జిల్లా చేస్తే.. 2026లో నియోజకవర్గాల పునర్విభజన ఉన్నదని, మరి అప్పుడు కూడా మళ్లీ కొత్త జిల్లాలు ఏర్పాటు చేస్తారా? అని ప్రశ్నిస్తున్నారు. జిల్లాలు తగ్గిస్తే కలెక్టర్ పోస్టులు మొదలు అన్ని శాఖల జిల్లాస్థాయి హెచ్‌వోడీలు, ఆయా కార్యాలయాల్లో పనిచేసే అటెండర్ల వరకు అన్ని పోస్టులు రద్దు అవుతాయని చెప్తున్నారు. ఫలితంగా ఉన్నతాధికారుల సంఖ్య భారీగా పడిపోతుందని అంటున్నారు. ఇప్పుడు పదోన్నతులు వేగంగా వస్తున్నాయని, జిల్లాల సంఖ్య తగ్గితే ఆలస్యం అవుతాయని వెల్లడిస్తున్నారు. జిల్లాల ఏర్పాటుతో జోన్ల విభజన కూడా జరగాలని, ఇవన్నీ అధికారికంగా అమల్లోకి రావాలంటే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతి అనుమతి కావాల్సి ఉంటుందని, ఇది పూర్తి కావడానికి కనీసం ఒకటి, రెండేండ్లు పడుతుందని స్పష్టం చేస్తున్నారు. అప్పటివరకు ఎలాంటి నోటిఫికేషన్లు వేయడానికి ఆస్కారం ఉండదని, ఫలితంగా నిరుద్యోగులు నష్టపోతారని వివరిస్తున్నారు. ఇప్పటికే జిల్లాకేంద్రాల్లో నిర్మించిన భవనాలన్నీ వృథా అవుతాయని, జిల్లాల వారీగా పార్టీలు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, అనుబంధ కమిటీలు ఇలా వందల మందికి పార్టీలు ప్రాతినిధ్యం కల్పించాయి. వారంతా పదవులు కోల్పోయే అవకాశం ఉంటుందని చెప్తున్నారు. మొత్తంగా జిల్లాల పునర్వ్యవస్థీకరణ ఆలోచనతో ప్రయోజనం దాదాపు శూన్యమని చర్చ జరుగుతున్నది.

# ఎమ్మెల్యే రాజాసింగ్ హౌస్ అరెస్ట్

హైదరాబాద్: గురువారం సాయంత్రం చెంగిచెర్ల వెళ్లనున్నట్లు ప్రకటించిన గోషామహల్ ఎమ్మెల్యే రాజసింగ్ ను పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు. ఈ మేరకు రాజాసింగ్ తన కార్యాలయంలో మాట్లాడారు. హోలీ పండుగ రోజు చెంగిచెర్ల లో హిందువులపై జరిగిన దాడులపై ఫిర్యాదు చేయడానికి వెళ్లిన బాధితులపైనే రివర్స్ కేసులు పెట్టారని ఆరోపించారు. హిందువులపై వందల మంది దాడి చేయటం అన్యాయమన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనకు ,రేవంత్ రెడ్డి పాలనకు తేడా లేదని, కేసీఆర్ హాయాంలో జరిగినట్లు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కూడా హిందువులపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎం ఐఎం అధ్యక్షుడు ఓవైసీ ఆదేశానుసారం నడుస్తుందని తెలిపారు. గురువారం సాయంత్రం చెంగిచర్ల బాధితులకు నిత్యావసరాలు తీసుకు వెళ్లేందుకు సిద్ధమవడటంతో పోలీసులు హౌజ్ అరెస్ట్ చేస్తున్నారని మండిపడ్డారు.



# సెగలుగక్కుతున్న సూరీడు



హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా సూరీడు సెగలుగక్కుతున్నాడు. భానుడి భగభగలకు ఉదయం 9 గంటలకే మాడు పగులుతున్నది. బయటకు రావాలంటేనే జనం భయపడే పరిస్థితి నెలకొన్నది.
రాబోయే మూడు రోజులూ మరింత పెరుగుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నట్టు ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. ఈ ఏడాదిలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు ఆదిలాబాద్ జిల్లాలో నమోదయ్యాయి. మంగళవారం తలమడుగు, జైనథ్ మండలాల్లో గరిష్ఠంగా 42.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. బేల మండలం చప్రాలలో 42.1 డిగ్రీలు, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్‌లో 42 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయ్యింది. రాష్ట్రవ్యాప్తంగా 12 జిల్లాల్లో 40.8 డిగ్రీల నుంచి 42.3 డిగ్రీల మధ్య గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్,మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేశారు. గురువారం వేడిగాలులు కొనసాగుతాయని, భూపాలపల్లి, ములుగు, వరంగల్, హనుమకొండ,మహబూబ్‌నగర్, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్లగొండ, నారాయణపేట జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని వాతావరణశాఖ చెప్పిం ది. వచ్చే ఐదు రోజులు ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. రాష్ట్ర అభివృద్ధి, ప్రణాళికా సంస్థ ఎండల పెరుగుదలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది.

# గండిపేట గోదాంలో అగ్ని ప్రమాదం.. 25 కార్లు దగ్ధం

రంగారెడ్డి జిల్లా గండిపేట సమీపంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఖానాపూర్‌లోని ఓ కార్ల గోదాంలో భారీగా మంటలు చెలరేగాయి. అగ్ని కీలలు ఎగిసిపడటంతో గోదాంలో ఉన్న కార్లన్నీ మంటల్లో తగలబడ్డాయి. గోదాంలో 25 కార్లు ఉండగా.. అవన్నీ పూర్తిగా దగ్ధమయ్యాయి. భారీ మంటల కారణంగా ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. దీంతో స్థానికులు భయాందోళనలర్రయాయ్యారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగి ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది.. మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు శ్రమిస్తున్నారు. కాగా, కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఈ ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.



# నిజ్జార్ హత్య దర్యాప్తుపై స్పందించిన కెనడా ప్రధాని ట్రుడో..!



భారత్ ప్రకటించిన ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్యకు సంబంధించిన దర్యాప్తుపై కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో స్పందించారు. హత్యపై తేల్చేందుకు భారత ప్రభుత్వంతో కలిసి నిర్మాణాత్మకంగా పనిచేయాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. కెనడా పౌరుడు హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్య కేసు దర్యాప్తులో భారతదేశం సహకారంపై ట్రూడోను ప్రశ్నించగా.. కెనడియన్ గడ్డపై కెనడా పౌరుడి హత్య అంగీకరించ కూడని విషయమని, చాలా సీరియస్‌గా తీసుకోవాలన్నారు. భారత ఏజెంట్ల ప్రమేయం ఉందని ఆరోపణలున్నాయని.. దాన్ని తాము తేలిగ్గా తీసుకోలేదన్నారు. విదేశీ ప్రభుత్వాల చట్టవిరుద్ధ చర్యల నుంచి కెనడియన్లందరినీ రక్షించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఈ విషయంపై కెనడా ప్రభుత్వం సరైన విచారణ జరుపుతుందని ట్రూడో చెప్పారు. ఈ విషయంలో భారత ప్రభుత్వంతో నిర్మాణాత్మకంగా పని చేయడానికి ఎదురు చూస్తున్నాం.. ఇది ఎలా జరిగిందో అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. గతంలో నిజ్జార్ హత్యలో భారత ప్రభుత్వం హస్తం ఉందని గతంలో జస్టిన్ ట్రూడో ఆరోపించిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఆరోపణలను భారత్ తోసిపుచ్చింది. ఆ తర్వాత ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇదిలా ఉండగా.. ఇటీవల నిజ్జార్ హత్యకు సంబంధించిన వీడియో వెలుగులోకి వచ్చింది.

# పెంచిన టెట్ పరీక్ష ఫీజులను తగ్గించాలి

### – టెట్,డీఎస్సీ అభ్యర్థుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు



రాయపోల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన టీచర్ ఎల్జిబులిటి టెస్ట్(టెట్) పరీక్ష ఫీజులను వెంటనే తగ్గించాలని టెట్,డీఎస్సీ అభ్యర్థుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో టెట్ ఫీజు రద్దు చేస్తామని వాగ్దానం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి దానికి విరుద్ధంగా టెట్ ఫీజులు పెంచి నిరుద్యోగులను మోసం చేసేలా వ్యవహరించడం సిగ్గు చేటని మండిపడ్డారు.
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది నిరుద్యోగులుగా ఉన్నారన్నారు.గతంలో టెట్,డీఎస్సీ కోసం ఎదురు చూసిన నిరుద్యోగులకి నిరాశ మిగిలిందని,గతంలో టెట్ పరీక్షలకు సంబంధించి పేపర్-1 కి రూ. 200 , పేపర్-2 కి రూ. 200 మొత్తం కలిపి రూ.400 మాత్రమే ఫీజులు ఉండేవి అన్నారు.కానీ ఈసారి రాష్ట్ర ప్రభుత్వం ఆ ఫీజులను రెండు పేపర్ లకి కలిపి 1600 రూపాయలకు పెంచారనీ తెలిపారు. ఇది టెట్ అభ్యర్థులకు, నిరుద్యోగులకు ఆర్థికంగా భారం అవుతుందని ఆరోపించారు.గత ప్రభుత్వంలో నిరుద్యోగులు అనేక రకాలుగా బాధపడి ఉన్నారని గుర్తు చేశారు .హైదరాబాద్ లో అనేక నెలలుగా వేలాది రూపాయలు కోచింగ్ సెంటర్ లో ఫీజులు కట్టి చదువుతున్నారని ఈ సందర్భంలో నిరుద్యోగుల పై ప్రభుత్వం దాగుడుమూతల చర్య ఆపాలని కోరారు .కాబట్టి తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యర్థులకు ఆర్థికంగా నష్టం జరగకుండా పెంచిన టెట్ పరీక్ష ఫీజులను వెంటనే తగ్గించి ఆ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే టెట్ పరీక్ష కేంద్రాలను ఉమ్మడి జిల్లా కేంద్రాలలో కాకుండా అభ్యర్థులకు వ్యయాభారం, సమయభారం కాకుండా కొత్త జిల్లా కేంద్రాలలో ఏర్పాటు చేయాలన్నారు. లేని పక్షంలో అభ్యర్థులను కలుపుకొని రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు.

# అభివృద్ధి పథంలో తాడికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం

**– చైర్మన్ మధుకర్ రెడ్డి**



శంకరపట్నం : అభివృద్ధి పథంలో తాడికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జిల్లాలో అగ్రస్థానంలో ముందుకు సాగుతుందని సంఘం అధ్యక్షులు కేతిరి మధుకర్ రెడ్డి అన్నారు. బుధవారం నిర్వహించిన సంఘం మహాసభలో ఆయన మాట్లాడుతూ, రైతులతో అన్ని విధాల మమేకమై సంఘం సభ్యులతో కలిసికపోయి రైతులు ఎలాంటి ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు, ఆయన తెలిపారు, ఈ వేసవి లో రైతులు కోసే వరి ధాన్యాలను ఎప్పటికప్పుడు పరిశీలించి ప్రభుత్వ సహకారంతో కొనుగోలు చేస్తామని అన్నారు.రానున్న సీజన్లో సంఘంలో స్వల్ప కాలిక రుణాలు తీసుకున్న రైతులకు పెట్టుబడి సహాయంగా అందించినట్లు రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి సంఘం బలోపేతానికి కృషి చేయాలన్నారు.రానున్న సీజన్లో ఎరువులను అందిస్తామని తిరిగి పంట చేతికి వచ్చిన తర్వాత వాటిని చెల్లించాలని సూచించారు. తాడికల్ సంఘానికి సహాయ సహకారాలు అందిస్తున్న జిల్లా సహకార సహకార అధికారి, జిల్లా ఆడిటర్, కార్యాలయ సిబ్బందితోపాటు సంఘ సభ్యుల అవసరాలకు సకాలంలో దీర్ఘకాలిక, స్వల్ప కాలిక అప్పుల అందిస్తున్న జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం పరిధిలోని రైతులకు వ్యవసాయ సస్యరక్షణ చర్యలు నిమిత్తం తగు సూచనలు ఇచ్చారు. సంఘం పురోభివృద్ధి ధ్యేయంగా భావించి సంఘమును సరైన మార్గంలో నడిపించాలని తెలిపారు. ఈ మహాసభలో అసిస్టెంట్ సీఈవో పోలు వీరస్వామి జమ ఖర్చు వివరాలు సంఘం సభ్యులకు రైతులకు వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాడికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షులు నరహరి వెంకటరమణారెడ్డి. కార్యవర్గ సభ్యులు తిరుపతి సమ్మయ్య, దొంగల రాములు, కలకుంట్ల సత్యనారాయణ రావు, మాచర్ల పద్మ, శేషచారి, జూల శ్రీనివాస్, తాండ్ర స్వరూప, మేడిశెట్టి శ్రీనివాస్, వెంగళ ప్రవీణ్ పోలాడి హనుమంతరావు, బాకారపురవి. సీఈవో కొరిమి వేణుమాధవ్. అసిస్టెంట్ సీఈఓ పోలు వీరస్వామి, కంప్యూటర్ ఆపరేటర్ బొమ్మ దేని సతీష్, రైతులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనకు మరింత కఠినంగా వ్యవహరించాలి

**– స్టూడెంట్ పోలీస్ క్యాడెట్ ప్రాజెక్ట్‌ను అమలు చేయాలి : ఆకుల సంజయ్‌రెడ్డి**



హైదరాబాద్: డ్రగ్స్ నిర్మూలనకు మరింత కఠినంగా వ్యవహరించాలని తెలంగాణ స్టేట్ ఫార్మసీ కౌన్సిల్ మాజీ అధ్యక్షులు ఆకుల సంజయ్ రెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల ఆయన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. దగ్గు, నొప్పి నివాణ, డిప్రెషన్, మానసిక రుగ్మతలకు ఉపయోగించే కొన్ని రకాల మాత్రలు, ఇంజెక్షన్లు వైద్యుడి ప్రిస్క్రిప్షన్ మేరకు మాత్రమే మెడికల్ షాప్స్‌లో పేషెంట్లకు ఇచ్చేలా పటిష్ట వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు.

ది డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ 1940, రూల్స్ 1945లో సెక్షన్ 65(2) ప్రకారం ఔషధాలను రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్, వైద్యుడి ప్రిస్క్రిప్షన్‌పై రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ ద్వారా లేదా రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ పర్యవేక్షణలో మాత్రమే ప్రజలకు అందించాల్సి ఉంటుందని గుర్తుచేశారు. సెక్షన్ 65(4) ప్రకారం%ా% మెడికల్ షాపు యజమాని విక్రయానికి ఉద్దేశించిన ఔషధ కొనుగోలు రికార్డుల్లో కొనుగోలు తేదీ, కొనుగోలు చేసిన వ్యక్తి పేరు, చిరునామా, అతని వద్ద ఉన్న సంబంధిత లైసెన్స్ సంఖ్య, ఔషధం పేరు, పరిమాణం, బ్యాచ్ సంఖ్య, ఔషధ తయారీదారు పేరు, నగదు లేదా క్రెడిట్ మెమోలతో సహా కొనుగోలు బిల్లులు తదితర వివరాలు ఉండాలని తెలిపారు. సెక్షన్ 65(9) ప్రకారం షెడ్యూల్ హెచ్, హెచ్1 లేదా షెడ్యూల్ ఎక్స్‌లో పేర్కొన్న మందులు రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్ ప్రిస్క్రిప్షన్‌పై రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ ద్వారా మాత్రమే ప్రజలకు అందించాలని సూచించారు. వీటిలో దగ్గు, యాంటీయాటిక్స్, బీపి, షుగర్ మాత్రలు, నొప్పి నివాణ, డిప్రెషన్, మానసిక రుగ్మతలకు ఉపయోగించే, ఆపరేషన్ సమయంలో మత్తు కోసం ఉపయోగించే ఇంజెక్షన్లు కొన్ని రకాల మాత్రలు) ఉన్నాయని పేర్కొన్నారు. ప్రిస్క్రిప్షన్లు జిరాక్స్ కాపీని మెడికల్ షాప్ లైసెన్సు దారు, ఫార్మసిస్ట్ రెండు సంవత్సరాల పాటు భద్ర పరచాలని చెప్పారు. రాష్ట్రంలో పాఠశాల, కళాశాల స్థాయిలో స్టూడెంట్ పోలీస్ క్యాడెట్ ప్రాజెక్ట్‌ని అమలు చేయాలని సంజయ్ రెడ్డి సూచించారు.

# గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

**– ఓబులాపూర్ గ్రామాన్ని సందర్శించిన డిపిఓ**



తంగళ్ళపల్లి : గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు తక్షణమే చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండలంలోని ఓబులాపూర్ గ్రామాన్ని జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఇంచార్జ్ మండల అభివృద్ధి అధికారి జోగం రాజుతో కలిసి బుధవారం సందర్శించారు.గ్రామములో మంచి నీటి సమస్య ఉండడము వలన ప్రవేట్ బోర్ ద్వారా సరఫరా చేస్తున్నా బోర్ ను పరిశీలించారు. అలాగే గ్రామ పంచాయతీని తనిఖీ చేసి 7 రకాల రిజిస్టర్ ను పరిశీలించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంపోస్ట్ షెడ్డు, నర్సరీ ని సందర్శించి పలు సూచనలు, సలహాలు చేశారు.మంచి నీటి టాంక్స్ తనిఖీ చేసి ఎప్పటికప్పుడు మంచినీటి ట్యాంకును బ్లీచింగ్ పౌడర్ వేసి శుభ్రం చేయాలని సూచించారు. గ్రామాల్లో ఈ ఎండాకాలంలో ఎక్కడ మంచినీటి సమస్య తలెత్తిన వెంటనే ప్రజలకు నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.

# మత్తులో విద్యార్థులను బాదిన ఉపాధ్యాయుడు

**– గగ్గోలు పెట్టిన అమ్మాయిలు**

**– ఆగ్రహించి ఉపాధ్యాయుడిని నిర్బంధించిన తల్లిదండ్రులు**



చర్ల: "మా సారు రోజూ బడికి ఆలస్యంగా రావడంతో పాటు, బాగా తాగి వచ్చి మమ్మల్ని పచ్చికర్రలతో ఇష్టమొచ్చినట్టు కొడుతున్నాడు. మీకు దిక్కున చోట చెప్పుకోండి అంటూ బాగా తిడుతున్నాడు. ఈ హిందీ మాస్టారు మాకు వద్దు.. మమ్మల్ని చంపేసేటట్టున్నాడు. కలెక్టరమ్మ మాకు మంచి మాస్టారును పంపండి.." అంటూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గొమ్ము పులిబోయిన పల్లి గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులు వేడుకుంటున్నారు. పాఠశాలకు మద్యం మత్తులో రావడంతో పాటు విద్యార్థులను ఇష్టానుసారంగా కొట్టే ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలంటూ బుధవారం విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన నిర్వహించారు. వివరాల్లోకి వెళ్తే.. ఎంపీయూపీఎస్‌జీపీ పల్లిలో విధులు నిర్వహిస్తున్న హిందీ ఉపాధ్యాయుడు బానోత్ కిషన్ రోజూ మద్యం తాగి ఇష్టానుసారంగా పరుష పదజాలాలు వాడుతూ విద్యార్థులను, అమ్మాయిలని కూడా చూడకుండా పచ్చికర్రలతో ఎక్కడపడితే అక్కడ కొట్టి "నీ తల్లిని తీసుకురా పో" అంటూ దురుసుగా మాట్లాడుతున్నాడని విద్యార్థులు వాపోయారు. బుధవారమూ ఇలానే ప్రవర్తించడంతో విసిగిపోయిన విద్యార్థులు తమ ఇండ్లకు వెళ్లి తల్లిదండ్రులకు చెప్పారు. కాయాకష్టం చేసుకుని జీవనం సాగించే తల్లిదండ్రులు అసలు విషయం ఏమిటని తెలుసుకునేందుకు పాఠశాలకు వచ్చారు. ఆదర్శవంతంగా ఉండి విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయుడు మద్యం మత్తులో ఊగడాన్ని గమనించి ఆగ్రహంతో అతన్ని ఓ గదిలో నిర్బంధించారు. విషయం తెలుసుకున్న పాత్రికేయులు పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయుడిని ప్రశ్నించగా.. "నేను తాగి వచ్చానని కొద్దిసేపు.. నేను అసలు తాగలేదని మరోసారి.. మీరు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పవలసిన అవసరం నాకు లేదు'' అంటూ ఇష్టానుసారంగా ప్రవర్తించాడు. దాంతో ఉపాధ్యాయుడి వ్యవహార శైలిపై మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్ దృష్టికి విద్యార్థుల తల్లిదండ్రులు తీసుకొని వెళ్లారు. దాంతో స్కూల్ కాంప్లెక్స్ నుంచి ఓ ఉపాధ్యాయుడిని వెంటనే పంపించి పరిశీలించగా.. ఆ ఉపాధ్యాయుడికి సైతం పొంతనలేని సమాధానం చెబుతూ తన ఇష్టమని, పై అధికారులు కూడా తనను ఏమీ చేయలేరంటూ మాట్లాడటం కొసమెరుపు. మద్యం మత్తులో విద్యార్థుల పట్ల అసభ్యకరంగా మాట్లాడటం, కొట్టడం చేసే ఉపాధ్యాయుడిని కలెక్టర్, ఐటీడీఏ పీవో చొరవ చూపి వెంటనే సస్పెండ్ చేసి జీతభత్యాలు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలలపై పర్యవేక్షణ లేక ఇటువంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయని, పాఠశాలల పర్యవేక్షించే మండల విద్యాశాఖ అధికారి స్థానికంగా ఉండాలని తల్లిదండ్రులు ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.

# ఎండిపోతున్న పంటలకు నీళ్లు ఇవ్వండి



గోవిందరావుపేట: పంటలు ఎండినా పరవాలేదు వాగుకు నీళు వదులుతున్న అధికారులు పంటలు ఎండిపోతున్నాయి నీళ్లు సరిపడా ఇవ్వండి బాబోయ్ అని రైతులు అరుస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. మండలంలోని లక్నవరం చెరువు కోట కాలువ రబీ తైబంది ఆయకట్టు చివరి భూములకు నీళ్లు అందక వేసిన పంటలు ఎండిపోతున్నాయి. నీళ్లు సక్రమంగా రావాలి అంటే కాలువలు శుభ్రం చేసుకోవాలి అని అధికారుల సలహాలు సూచనలతో ఎకరానికి వెయ్యి రూపాయల పైబడి పోగుచేసి సొంతంగా కష్టపడి కాలువలను శుభ్రం చేసుకుంటే నీళ్లు వదలకుండా అధికారులు మంత్రి చెప్పిందంటూ నీటిని వాగుకు వదులుతున్నారు. ఇది ఎంతవరకు సమంజసం అని రైతులు ప్రశ్నిస్తున్నారు. మంత్రి కి సంబంధిత పార్టీకి మేము కూడా ఓట్లు వేశాము మా పంటలు ఎండ పెట్టుకోమని చెప్పిందా అని రైతులు అడుగుతున్నారు అధికారుల దగ్గర ఈ ప్రశ్నకు జవాబు కరువైంది. తైబందీ ప్రకటించింది అధికారులే ఆలస్యంగా నీటిని విడుదల చేసింది అధికారులే సరిపడా నీటిని విడుదల చేయలేక చేతులెత్తేసింది అక్రమ సాగును అరికట్టలేక పోయింది నీటిపారుదల శాఖ అధికారులు వీరి పుణ్యమా అని వేలకు వేలు పెట్టుబడి పెట్టి పొట్టకు వచ్చిన పంటను ఎండ పెట్టుకోవాల్సిన దుస్థితి దాపిరించిందని పసర ఆయకట్టు రైతులు బాగురుమంటున్నారు. 163 వ జాతీయ రహదారి పెట్రోల్ బంక్ వెంబడి కోట కాలువ ఆయకట్టు సుమారు 50 ఎకరాల పైబడి నీరు అందక రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తెలుపుతున్నారు. అటువంటప్పుడు తై బంది ప్రకటించకుండా ఉంటే బాగుండేదని రైతులు అంటున్నారు. వర్షాకాలం నీళ్లకు వేల రూపాయలు పెట్టి కాలువలు బాగు చేసుకున్నాం మళ్లీ యాసంగి వేలకు వేలు రూపాయలు పెట్టి కాలువలు బాగు చేసుకుంటున్నాం ప్రభుత్వం కాంట్రాక్టర్ల పేరు మీద బిల్లులు చేసి పర్సంటేజీలు తీసుకుంటూ రైతుల నోట్లో మట్టి కొడుతున్నారు. వేలకు వేల రూపాయలు ఖర్చు చేసిన పొలం పారుతుందా అంటే అది లేదు సొమ్ము పోయే శని పట్టే అన్నట్టుగా రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. గతంలో ఒకసారి అరిచి మొత్తుకుంటే ఓ మాదిరిగా నీటిని విడుదల చేసిన అధికారులు ఇప్పుడు తమ గోడును పట్టించుకోవడం లేదని అంటున్నారు. ఈ విషయమై నీటిపారుదల శాఖ ఏఈని వివరణ కోరగా నీటిని విడుదల చేశామని సాయంత్రం లోగా నీరు అందుతుందని చరవానిలో తెలిపారు. తీరా రైతులు అక్కడకు వెళితే సద్దిమడుగు తూములు బంద్ చేసి జెసిబి సహాయంతో దయ్యాలవాగుకు నీటిని వదులుతున్నారని ఇది ఎంతవరకు న్యాయమని రైతులు అంటున్నారు.

గతంలో వ్యవసాయం చేయాలన్న సంతోషం ఉండేదని ఇప్పుడు వ్యవసాయం చేయాలంటేనే ఒక రకమైన భయం రైతులను వెంటాడుతోందని మోపిదేవి రామకృష్ణ అనే రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. పంటలు ఎండిన పరవాలేదు దయ్యాలవాగుకు నీరు వదలమని చెప్పడం సమంజసం కాదని ఒకరికి అన్యాయం ఒకరికి న్యాయం కాదని అందరిని సమానంగా చూడాలని అన్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించి, సమస్యలు పరిష్కరించాలి

**– తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్**

**– సానుకూలంగా స్పందించిన కమిషనర్**



కామారెడ్డి: మూడు నెలల వేతన బకాయిలు చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్ డిమాండ్ చేశారు. యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్మికులు కామారెడ్డి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన నిర్వహించారు. కార్యాలయం డోర్ గడియ బిగించి కార్యాలయం ఎదుట బైటాయించి పెద్దఎత్తున నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. మున్సిపాల్టీలో పని చేస్తున్న వందలమంది కార్మికులకు వేతన బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ, ఏరియర్స్ చెల్లించాలని మున్సిపల్ సానిటేషన్, వాటర్ వర్క్స్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి మున్సిపాలిటీలో 30 ఏండ్లుగా వివిధ రకాల పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న వాటర్ సప్లరు, ఎలక్ట్రిషియన్, పార్కుల్లో ఇతర కేటగిరీల్లో పనులు నిర్వహిస్తున్న 350 మంది కార్మికులతో పాటు పట్టణం విస్తరించడంతో అవసరాల నిమిత్తం నాలుగేండ్ల క్రితం 100 మంది కార్మికులను శానిటేషన్ పనుల కోసం విధుల్లోకి తీసుకున్నట్టు గుర్తుచేశారు. పాత కార్మికులకు చెల్లిస్తున్న వేతనాలు, వారికి అందించే ఇతర పథకాలు, అలవెన్స్‌లు కొత్తవారికి అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు నెలల నుంచి ప్రస్తుతం చెల్లిస్తున్న వేతనాలు కూడా చెల్లించడం లేదనీ, ఇది చట్టరీత్యా నేరమని తెలిపారు. అనంతరం కామారెడ్డి మున్సిపాలిటీలో కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అందరితో పాటు సమానంగా చెల్లించాలని తదితర డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సుజాత స్పందిస్తూ.. నేడు ఒక నెల వేతనం, వారం రోజుల్లో రెండు నెలల వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అలాగే వాటర్ వర్క్స్ కార్మికులకు నాలుగేండ్ల ఏరియాస్, వారాంత సెలవులు, సంవత్సరానికి 15 క్యాజువల్ లీవులు ఇస్తామని, వందమంది కార్మికులతోపాటు అన్ని కేటగిరీల కార్మికులకు రూ.17,600 వేతనాన్ని ఏప్రిల్ నెల నుంచి అమలు చేస్తామని తెలిపారు.

# మిర్చి రైతుల డబ్బులు పట్టుకున్న పోలీసులు

**– మా మొర ఆలకించని పోలీసులు**

**– మిర్చి రైతుల ఆవేదన**



ఆళ్ళపల్లి: ఆళ్ళపల్లి మండలానికి చెందిన తండ్రి కొడుకులు అయిన ఇద్దరు మిర్చి రైతుల డబ్బులు బుధవారం ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఇల్లందు పట్టణం రొంపేడు చెక్ పోస్ట్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. రైతుల కథనం ప్రకారం.. బుధవారం తెల్లవారుజామున జాముమున మండల పరిధిలోని పెద్ద వెంకటాపురం గ్రామానికి చెందిన తండ్రి కొడుకులు కల్తి మంగయ్య, కల్తి సత్యనారాయణ అనే రైతులు ఇటీవల పండించిన మిర్చి పంటను ఖమ్మం మిర్చి మార్కెట్లో అమ్మకానికి ఆళ్ళపల్లి ఓ బొలెరో వాహనంలో తీసుకెళ్లారు. అక్కడ తండ్రి కొడుకుల మిర్చి పంటకు సుమారు రూ.4,30,000/-లు రేటు రాగా వాటిని తీసుకుని వస్తున్న క్రమంలో మార్గమధ్యలో ఇల్లందు పట్టణం రొంపేడు చెక్ పోస్ట్ వద్ద పోలీసులు పట్టుకున్నారని మంగయ్య, సత్యనారాయణ తెలిపారు. ఆ పంట డబ్బులకు సంబంధించిన పత్రాలు చూపినా పోలీసులు మా మాటలు పెడచెవిన పెట్టారని వాపోయారు. కేవలం పోలీస్ ఉన్నతాధికారులు మెప్పు కోసమే చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసులు మా మొర ఆలకించకుండా మాతో ఇలా వ్యవహరించారని గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# మతతత్వ పార్టీకి గుణపాఠం చెప్పాలి

భూపాలపల్లి: మతతత్వ, నిరంకుశ, కార్పొరేట్ పాలన సాగిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం జయశంకర్-భూపాల పల్లి జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జిల్లా నాయకులు కంపేటి రాజయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఈ పదేండ్లలో బీజేపీ ప్రభుత్వం రైతులకు ఒక్కసారి కూడా కనీస మద్దతు ధర ప్రకటించ లేదన్నారు. బడా పారిశ్రామికవేత్తల కోసం ప్రజా స్వామ్యాన్ని పణంగా పెట్టి అంబానీ, అదానీ లాంటి వ్యాపారవేత్తలకు ప్రజాధనాన్ని వినియోగి స్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి రావాల్సిన జీఎస్టీ నిధులను పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. నిత్యావసర సరు కుల ధరల పెరుగుదలతో పేద, మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ కేంద్రంగా రైతుల నల్ల చట్టాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపిన రైతులపై బాష్ప వాయువులు ప్రయోగించి అనేకమంది రైతుల మరణానికి కారణమైన బీజేపీని ఓడించాలన్నారు. పొరుగు రాష్ట్రాల్లో కనీస వేతనం రూ.21 వేలు అమలవుతున్నా తెలంగాణలో మాత్రం రూ.16000 మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న పదేండ్లలో కొత్త రేషన్ కార్డులు జారీ చేయలేదని, పథకాల అమలులో తెల్ల రేషన్ కార్డులకే ప్రాధాన్యత ఇవ్వడం సరికాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేసిన తర్వాత 6 గ్యారంటీల పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధి కారంలోకి వచ్చిన నాడు ప్రతి ఒక్కరికి ముఖ్య మంత్రిని,మంత్రులను ప్రగతిభవన్‌లో కలిసే అవ కాశం కల్పిస్తామని చెప్పి కార్మిక సంఘాలతో మాట్లాడే అవకాశం కల్పించ లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్, జిల్లా అధ్యక్షులు బందు సాయిలు, కార్యదర్శి చెన్నూరు రమేష్, జిల్లా నాయకులు కంపేట రాజన్న, వెలిశెట్టి రాజన్న, పొలం రాజేందర్, విద్యుత్తు, మున్సిపాలిటీ, భవన నిర్మాణ సంఘాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా కొనసాగుతున్న మూల్యాంకనం

హైదరాబాద్: తెలంగాణ ఇంటర్మీడియెట్ పరీక్షలు పూర్తైన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు పరీక్షలు జరిగాయి. ఇక ఇప్పటికే ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనం (స్పాట్ వాల్యుయేషన్) కూడా ప్రారంభమైంది. మూల్యాంకనం ప్రక్రియను ఇంటర్ బోర్డు మరింత కట్టుదిట్టంగా నిర్వహిస్తోంది. మూల్యాంకన కేంద్రాల్లో విధులకు హాజరయ్యే అధ్యాపకుల ఫోన్లను అనుమతించకూడదని ఇంటర్ బోర్డు ఆదేశించింది. కేంద్రాల్లోకి గతంలో ఫోన్లను అనుమతించడం వల్ల సమస్యలు తలెత్తాయని, ఆ సమస్యలు పునరావృతంకాకుండా వెంటనే స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాల్లోకి ప్రవేశించే ముందు అధ్యాపకులు తమ ఫోన్లను సెక్యూరిటీ గార్డులకు డిపాజిట్ చేయాలని బోర్డు సూచించింది. అలాగే పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం చేసే గదుల్లో సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేశారు. మూల్యాంకనం చేసే సమయంలో బయటి వ్యక్తులతో ఎలాంటి సంబంధాలకు తావు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మూల్యాంకనం చేసేందుకు సమాధాన పత్రాలు తీసుకున్నప్పటి నుంచి, తిరిగి సంబంధిత అధికారికి వాటిని ఇచ్చే వరకు హాలులోనే ఉండాలని సూచించింది. గదిని దాటి బయటకు వచ్చిన ప్రతిసారీ రిజిస్టర్‌లో నమోదు చేయాలని బోర్డు స్పష్టం చేసింది. విద్యార్థుల సమాధాన పత్రాల కోడింగ్ వ్యవస్థను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని, అక్రమాలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు బోర్డు తెలిపింది. అధ్యాపకులు పూర్తిచేసిన మూల్యాంకన పత్రాల వివరాలు ఎప్పటికప్పుడు రాష్ట్ర కార్యాలయానికి తరలించేలా ఏర్పాట్లు చేసినట్టు పేర్కొంది. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు 10 లక్షలకు పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్షల మూల్యాంకనం కోసం రాష్ట్రవ్యాప్తంగా 16 కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 60 లక్షల పేపర్లు మూల్యాంకన కేంద్రాలకు చేరుకున్నాయి. వీటిని మూల్యాంకనం చేసేందుకు సబ్జెక్టుల వారీగా 20 వేల మంది అధ్యాపకులు ఈ ప్రక్రియలో నిమగ్నమయ్యారు. ఒక్కో అధ్యాపకుడు ఉదయం 15 పేపర్లు, సాయంత్రం 15 పేపర్లు చొప్పున.. రోజుకు కేవలం 30 పేపర్లు మాత్రమే మూల్యాంకనానికి ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు. నాణ్యమైన మూల్యాంకనం లక్ష్యంగా ఈ విధానాన్ని అవలంభిస్తున్నట్లు పరీక్షల విభాగం అధికారులు చెబుతున్నారు. మూల్యాకనం అనంతరం పది రకాలుగా పరీక్షించిన తర్వాతే ఆ మార్కులను ఆన్‌లైన్‌లో ఎంటర్ చేసేలా ఆదేశాలు జారీ చేశారు. ఒకరు పొరపడ్డా, మరో ఎగ్జామినర్ దాన్ని పరిశీలించి విద్యార్థి మార్కులు కోల్పోయే అవకాశం లేకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఏప్రిల్ రెండో వారానికల్లా స్పాట్ పూర్తి చేసి, సాంకేతిక లోపాలుంటే మూడో వారంలో సరిచేసి, నాల్గవ వారంలో ఫలితాలు వెల్లడించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఒకవేళ ఆలస్యమైతే మే మొదటివారంలో ఫలితాలు వెల్లడించే అవకాశం ఉన్నట్లు స్పష్టం చేశారు.

# అధిక రక్తపోటుకు కారణమవుతున్న ఉప్పు




హైదరాబాదు: ఆహారంలో అన్నీ ఉన్నా.. ఉప్పు లేని లోటు ఎంత చెప్పినా తీరనిది. ఉప్పు లేని కూర అంటే ఒక ముద్ద కూడా దిగదనే చెప్పాలి. అలాంటి రుచి కోసం వాడే ఉప్పు ఇప్పుడు ముప్పు తెస్తుంది. ఏకంగా ప్రాణాలేతీస్తుంది. అధిక ఉప్పు వాడకం వల్ల రక్తపోటు పెరిగి కిడ్నీ, గుండె, కళ్లు లాంటి కీలక అవయవాలు దెబ్బతింటున్నాయి. ప్రధానంగా దీర్ఘకాలిక బిపి వల్ల మూత్రపిండాల వైఫల్యం, గుండెపోటుకు దారితీస్తున్నాయి. దాంతోడయాలసిస్ అవసరమయ్యే వారి సంఖ్య పెరుగుతుంది. రాష్ట్రంలో ఏటా కొత్తగా సుమారు 3000 మందికి మూత్రపిండాలు విఫలమవుతున్నాయి. అందులో 1300 నుంచి 1500 మందికి డయాలసిస్ అవసరంఏర్పడుతుంది. ఏటా తెలంగాణ రాష్ట్రంలో రక్త పోటు బాధితుల సంఖ్య పెరుగుతుంది. రాష్ట్రంలో బీపీతో బాధపడే వారి సంఖ్య ఆందోళనకర స్థాయిలో ఉన్నట్లు ఇటీవల కన్జ్యూమర్ వాయిస్ అనే స్వచ్ఛంద సంస్థ కూడాహెచ్చరించింది. భారత వైద్య పరిశోధనా మండలి, ప్రపంచ ఆరోగ్య సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్. పంజాబ్ రాష్ట్రాల్లో నిర్వహించిన ఇండియా హైపర్ టెన్షన్ కంట్రోల్ ఇనీషియేటివ్ సర్వేలోఈ విషయం వెల్లడయింది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏం చెబుతుందంటే...

ప్రపంచవ్యాప్తంగా ఏటా అధిక ఉప్పు వాడటం వల్ల సుమారు 30 లక్షల మరణాలు సంభవిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. అధిక ఉప్పు వాడకాన్ని తగ్గిస్తే ఆ మరణాలు ఆపొచ్చని పేర్కొంది. అలాగే రోజుకు2.5 గ్రాముల ఉప్పు, 3.5 గ్రాముల కన్నా తక్కువ పొటాషియం తీసుకోవాలని చెబుతుంది. అంతకుమించి వినియోగిస్తే తీవ్ర రక్త పోటుకు దారితీస్తుందని హెచ్చరించింది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మంది రోజుకు 10నుంచి 12 గ్రాములు ఉప్పును (సిఫారసు చేసిన దాని కంటే రెండింతలు ఎక్కువ) వినియోగిస్తున్నట్లు వెల్లడించింది. పెద్దలు రోజుకు ఐదు గ్రాములు కన్నా తక్కువ ఉప్పును తీసుకోవడం వల్ల బీపీ, గుండె సంబంధితజబ్బుల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. 2025 నాటికి ప్రపంచ జనాభాలో ఉప్పు తీసుకోవడాని 30 శాతం మేర తగ్గించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ సభ్య దేశాలు అంగీకరించాయి అని సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరిపేర్కొన్నారు.

అధైర్య పడొద్దు:

కిడ్నీ జబ్బులు రాకుండా జాగ్రత్త పడాలి. వచ్చిన తర్వాత అధైర్య పడొద్దు. దాన్ని కంట్రోల్ చేసుకుంటూ జీవించాలి. జబ్బును ఎదుర్కోవాలి. డాక్టర్ల సూచన మేరకు మందులు వాడాలి. ప్రధానంగా ఆహారపు అలవాట్లుమార్చుకోవాలి. ముఖ్యంగా ఉప్పు వాడకం తగ్గించాలి. అలాగే కిడ్నీ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులతో పాటు ప్రభుత్వ తోడ్పాటు మరియు సమాజ సహకారం ఎంతైనా అవసరం ఉంటుందని అని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి తెలిపారు.

# మట్టి కుండలో నీళ్లు తాగితే ఎన్నో ప్రయోజనాలు

మట్టి కుండనే కదా అని లైట్ గా తీసుకోకండి, మట్టి కుండ లో నీరు తాగటం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. అయుర్వేద నిపుణులు తెలిపిన వివరాల ప్రకారం కుండలోని నీటిని వినియోగించడం వలన జీర్ణశక్తి వృద్ధి చెందుతుంది. ఈ నీటివలన శరీరంలోని టెస్టోస్టెరాన్ స్థాయి పెరుగుతుంది. ఫ్రిడ్జ్ కు బదులు మట్టికుండలోని నీరు మనకు అవసరమైనంత చల్లగా ఉండటంతోపాటు పలు ప్రయోజనాలను అందిస్తుంది. ఆరోగ్యానికి కూడా ఈ నీరు తాగడం అత్యుత్తమం. కుండలో నీళ్ళు త్రాగితే అల్కలైన్ అనే పదార్థం ఉంటుంది ఇది శరీరంలో అనవసరపు గ్యాస్ ని బయటకు తరిమేసి శరీరంలో మరియు పొట్టలోని చల్లదనం ఇస్తుంది. కుండలోని నీరు సహజసిద్ధంగా చల్లబడుతుంది. అందుకే ఈ నీరు శరీరానికి హాని చేయదు. జలుబు దగ్గు గొంతు నొప్పి ఇవేం రావు. అలాగే చల్లగా నిరు కూడా త్రాగిన తృప్తి ఉంటుంది. జలుబు,దగ్గు మరియు గొంతు నొప్పి ఫ్రిడ్జ్ లో నీళ్ళు త్రాగగానే వెంటనే జలుబు వచ్చేస్తుంది, కాని కుండ లోని నిరు త్రాగితే ఎంతో చల్లగా మరియు దాహం తీరుతుంది. ఫ్రిజ్లోని నీరు తాగడంతో వచ్చే గొంతు సమస్యలు కుండలోని నీటితో తలెత్తవు. చల్లటి ఫ్రిజ్ నీరు తాగితే గొంతు సమస్యలు, జలుబు రావటానికి అవకాశం ఉంది. పిల్లలకి, పెద్దలకి వడదెబ్బ నుండి రక్షణ ఇస్తుంది. ఇది మట్టి తో చెయ్యడం వల్ల దానిలో ఎంతో చలవ చేసే పదార్థం ఉంటుంది. వడదెబ్బ నుండి రక్షణ ఇస్తుంది. అలాగే శరీరం వేడి ఎక్కకుండా ఉష్ణోగ్రత పెంచకుండా ఉంటుంది. ఫ్రిజ్లోని నీటి కన్నా కుండలోని నీరు ఆరోగ్యదాయకం. ఇది శరీర ఉష్ణోగ్రతను తగిన స్థాయిలో నిలిపివుంచుతుంది. సహజ శుద్ధి మట్టి కుండలు నీటిని చల్లబరచడానికి మాత్రమే కాకుండా సహజంగా శుద్ధి చేయడానికి కూడా ఉపయోగపడతాయి . పోరస్ మైక్రో-టెక్చర్ నీటిలోని కలుషితాలను అడ్డుకుంటుంది మరియు త్రాగడానికి సాపేక్షంగా సురక్షితంగా చేస్తుంది. కాబట్టి ఈరోజే మీ స్వంత మట్టి కుండను పొందండి దాని నుండి నీటిని నిల్వ చేయడం మరియు త్రాగడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందండి.

# వరుణ్ గాంధీకి టికెట్ నిరాకరణ : పిలిభిత్ ప్రజలకు ఎంపీ లేఖ



పిలిభిత్ ఎంపీ వరుణ్ గాంధీకి రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ టికెట్ నిరాకరించింది. పిలిభిత్ ప్రజలను ఉద్దేశించి వరుణ్ గాంధీ లేఖ రాశారు.


ఫిలిబిత్‌తో తన సంబంధం రాజకీయాలకు అతీతమైందని, పిలిభిత్ బిడ్డనైన తాను ప్రజల కోసం ఎంతటి మూల్యాన్ని చెల్లించేందుకూ సిద్ధమని ప్రకటించారు.

సామాన్యుడి గొంతు వినిపించేందుకే తాను రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజల కోసం తన ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచేఉంటాయని స్పష్టం చేశారు. ఇవాళ తాను ప్రజల కోసం చేసే పనులను కొనసాగించేందుకు వారి ఆశీస్సులు కోరుతున్నానని అన్నారు. 1983లో మూడేండ్ల వయసులో తాను తల్లి వేలు పట్టుకుని పిలిభిత్ గడ్డపై అడుగుపెట్టానని, ఇప్పుడు ఇదే తన కార్యస్థలమైందని, ఇక్కడి ప్రజలు తన కుటుంబంలో భాగమయ్యారని, ఈ విషయాలన్నీ తనకు గుర్తుకువస్తున్నాయని లేఖలో పేర్కొన్నారు.

మీ ప్రతినిధిగా లోక్‌సభ కు ప్రాతినిధ్యం వహించడం తన జీవితంలో పొందిన అత్యున్నత గౌరవమని అన్నారు. ఎంపీగా తన పదవీ కాలం ముగియనున్నా, పిలిభిత్ ప్రజలతో తన అనుబంధం తుదిశ్వాస వరకూ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఎంపీగా కాకున్నా ఈ ప్రాంత ప్రజల కోసం తాను జీవితాంతం పనిచేస్తూనే ఉంటానని, మీ కోసం తన ఇంటి తలుపులు గతంలో మాదిరిగా ఎప్పుడూ తెరిచేఉంటాయని అన్నారు. కాగా, ఐదో జాబితాలో బీజేపీ పిలిభిత్ నుంచి జితిన్ ప్రసాదకు టికెట్ కేటాయిస్తూ వరుణ్ గాంధీని పక్కనపెట్టింది. మరవైపు వరుణ్ గాంధీని కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్నామని ఆ పార్టీ నేత అహిర్ రంజన్ చౌధరి సిట్టింగ్ ఎంపీని స్వాగతించారు.

# "డిజిటల్ యుగంలో డా.అంబేద్కర్ భావజాలం"

## పుస్తకంపై విజయభాను కోటే రివ్యూ




ప్రపంచం మరుపులో కూరుకుపోతున్నట్లు కనిపించినప్పుడు, కొంతమంది వ్యక్తులు దానికి వ్యతిరేకంగా మాట్లాడతారు. ప్రతిధ్వనులను కలిగించే స్వరాలను ఎక్కుపెడతారు. డాక్టర్ జేమ్స్ స్టీఫెన్ మేకా గారిని తన తాజా పుస్తకం "డాక్టర్ అంబేద్కర్స్ ఐడియాలజీ ఇన్ ది డిజిటల్ ఎరా" గురించి ఇంటర్వ్యూ చేయడానికి వెళ్ళినప్పుడు నాకు అదే భావోద్వేగం కలిగింది. "మీ పుస్తకం శీర్షిక వినూత్నంగా ఉంది. అసలు డిజిటల్ శకానికి, అంబేద్కర్ సిద్ధాంతాలకు వారధి కట్టాలని మీకు ఎలా అనిపించింది?" ఈ ప్రశ్నకు సమాధానంగా డాక్టర్ జేమ్స్ స్టీఫన్ చూపించిన వీడియో చూసి నేను, నా సహచరుడు ఒక రకమైన దిగ్భ్రాంతికి గురయ్యాము. డాక్టర్ అంబేద్కర్ చైర్ గా సేవలు అందించిన డాక్టర్ జేమ్స్ స్టీఫన్ వంటి అంబేద్కరిస్ట్ ను టీవీ కార్యక్రమం మీలో ఎవరు కోటీశ్వరుడు వేదనకు గురిచేసింది. ఈకార్యక్రమంలో అడిగిన ఒక ప్రశ్నకు హాట్ సీట్ లో పాల్గొంటున్న వ్యక్తి మాత్రమే కాక కార్యక్రమంలో పాల్గొన్న ప్రేక్షకులు కూడా అడిగిన ఆ ప్రశ్నకు సమాధానం తెలియని పరిస్థితుల్లోకి భారతదేశం వెళ్లిపోతోందని అర్థం అయిన ఆయన ఆ సమస్యను తీవ్రమైన సమస్యగా గుర్తెరిగి, పరిష్కారంగా ఈ పుస్తకాన్ని రచించారు. ఆ "మీలో ఎవరు కోటీశ్వరుడు" ప్రోగ్రామ్ వీడియోలో అడిగిన ప్రశ్న, "వీరిలో బాబాసాహెబ్ గా పేరొందిన వారు ఎవరు? దీనికి పార్టిసిపెంట్‌తోపాటు, షో భాగంగా "ఆడియన్స్ పోల్" ఎంచుకోవడం, అందులో అంబేద్కర్ కు 27శాతం ఓటింగ్ రావడం, చివరికి వల్లభాయి పటేల్ అని జవాబు చెప్పడంతో తనకు సమస్య తాలూకా తీవ్రత అర్థంఅయిందనీ, పనులెన్ని ఉన్నా, లోపల మండుతున్న ఒక నిప్పు రవ్వ నిద్రపోనివ్వని కారణంగా ఈ పుస్తక రచన జరిగిందని చెప్తారు డాక్టర్ జేమ్స్ స్టీఫన్. అంబేద్కర్ అనుచరులు ఆయనను ఆప్యాయంగా, అభిమానంతో పిలిచే పేరు "బాబాసాహెబ్". బాబా అంటే తండ్రి, సాహెబ్ అంటే సార్ అనే గౌరవ సంబోధన. అంబేద్కర్ "బాబాసాహెబ్" గా భారతదేశం లోనే కాక అంతర్జాతీయంగా కూడా పేరు పొందారు. మన దేశంలో విశ్వవిద్యాలయాలు ఆయన పేరుతో ఉన్నాయి. మన ఆంధ్రప్రదేశ్ లోని 26 జిల్లాల్లో ఒక జిల్లా, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. అంబేద్కర్ జయంతిని ఘనంగా జరిపే భారతావనిలో నేటి యువత ఆ రోజుకు ఉన్న ప్రాముఖ్యతను. ఆ వ్యక్తి భారతదేశానికి చేసిన అత్యున్నత సేవను, ఆ వ్యక్తి చరిత్రలో వేసిన ముద్రను తెలియని స్థితిలోకి జారిపోతున్నారన్న ఆలోచన, ప్రస్తుతం సమాజంలో, ముఖ్యంగా నేటి యువతలో అంబేద్కర్ గురించిన అవగాహన పెంచడానికి, డిజిటల్ వ్యవస్థను వినియోగించడం ఎలా అన్న అంశాన్ని లోతైన అధ్యయనాల ద్వారా ఈ పుస్తకంలో తెలియజేశారు. అంతే కాక అంబేద్కర్ సిద్ధాంతాలు నేటి డిజిటల్ యుగానికి ఏ రకంగా అవలంబించవచ్చో తెలియజేశారు. ఈ 20 అధ్యాయాల పుస్తకం నిజమైన అంబేద్కర్‌ను ప్రపంచానికి పరిచయం చేయవలసిన ఆవశ్యకతను వెల్లడిస్తుంది. అంబేద్కర్ యొక్క సిద్ధాంతాలను ప్రస్తుత మరియు భవిష్యత్తు తరాలకు అందించబడాలని నిక్కచ్చిగా చెబుతుంది. ఈ పుస్తకానికి ముందుమాట రాసిన ఇండియా వీడీఎం ఇండియా ఆన్ ద మూవ్ ఛైర్మన్ ఆచార్య శ్రీ అజయ్ కుమార్ "ఈ పుస్తకం అంబేద్కర్ యొక్క విజన్, ఒక గొప్ప నాయకుని ఆశయాలు మరియు ఆలోచనలను డిజిటల్ యుగం యొక్క పరివర్తన శక్తితో సమకాలీకరించే ఉన్నతమైన పనిని పూర్తి చేస్తుంది." అన్నారు. ఒక వ్యక్తి జీవితాన్ని, ఆ వ్యక్తి సిద్ధాంతాలను ప్రస్తుత కాలానికి అన్వయించాలంటే ఆ వ్యక్తి గురించిన లోతైన అధ్యయనం చెయ్యాలి, ఆ సిద్ధాంతాలు ఏ కాలానికైనా అవలంబించదగినవని తెలియాలంటే, అనుసంధాన ప్రక్రియ బలంగా ఉండాలి. ఈ పుస్తకంలో రచయిత చేసినది అదే! చరిత్ర భవిష్యత్తుకు పునాదిగా పనిచేస్తుంది. మనం డాక్టర్ అంబేద్కర్‌ను కేవలం గురువుగా మాత్రమే కాకుండా, వారి ఆలోచనలు మరియు దృష్టిని మన భవిష్యత్తుకు అన్వయించగల వ్యక్తిగా కూడా గుర్తుంచుకోవాలి. ఏ కాలానికైనా వర్తించే ఆలోచనలను కొద్ది మంది మాత్రమే ప్రతిపాదించగలరు. అలాంటి వారిలో డాక్టర్ అంబేద్కర్ ఒకరు. డాక్టర్ అంబేద్కర్ జీవితం అన్ని కాలాలకు ఆదర్శంగా నిలుస్తుంది. జ్ఞానాన్ని ఆయుధంగా వాడుకున్న యోధుని గురించి ప్రతి విద్యార్థి తెలుసుకోవాలి. భారతదేశపు మొదటి న్యాయ మంత్రిగా ఆయన ఎప్పుడూ గుర్తింపు పొందారు. రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్‌గా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించారు. రాజ్యాంగాన్ని పాటించినంత కాలం ఆయన మన పౌర జీవితాల్లో జీవిస్తారు. అంబేద్కర్ తన విద్యను సమానత్వం, సౌభ్రాతృత్వం మరియు స్వేచ్ఛను ప్రోత్సహించడానికి ఉపయోగించారు. మహిళలు సాధికారత సాధించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలకు ఉన్నత చదువులు, ఉద్యోగాలు చేసుకునే హక్కు ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. 20 అధ్యాయాలుగా విభజించబడ్డ ఈ పుస్తకంలో ఒక్కో అధ్యాయాన్ని పుస్తకం యొక్క మూల లక్ష్యాన్ని నిర్మాణాత్మకంగా చేరేలా రచించారు. డాక్టర్ అంబేద్కర్ జీవిత చరిత్రలోని కొన్ని ముఖ్యమైన అంశాలను లేవనెత్తుతూ ఆయన ఎదుర్కొన్న వివక్ష ఎంత కాలం, ఎలా ఆయన జీవితాన్నివెంటాడిందో తెలియజేస్తూ, ఆయనలో వివక్షకు వ్యతిరేకంగా తలెత్తిన తిరుగుబాటు ధోరణి, ఆ తిరుగుబాటుకు సూచనగా ఆయన విద్యను ఆయుధంగా ఎంచుకోవడం, ఆ తిరుగుబాటును వ్యక్తీకరించడానికి ఆయన రచనను ఆయుధంగా, వ్యక్తీకరణ సాధనంగా ఎంచుకోవడం గురించి సూక్ష్మంగా అయినా, పదునుగా తెలియజేస్తారు రచయిత. డాక్టర్ అంబేద్కర్ భావజాలం అప్పట్లో ఒక తిరుగుబాటుగానే పరిగణించబడింది. తన సిద్ధాంతాలను సమాజ మార్పుకు పునాదులుగా చేయడానికి ఒక వ్యక్తి చేసిన అనితరసాధ్య, నిరంతర సంఘర్షణల ఫలితమే అంబేద్కరిజం. ఆయన సిద్ధాంతాలు లేదా భావజాలం యొక్క పురోగతి వేల యుద్ధాలను దాటిన అనుభవంగా మనం చెప్పవచ్చు. ఇక డాక్టర్ అంబేద్కర్ దూరదృష్టి గల నాయకుడని ఆయన రచనలు చదివే ఈ నాటి యువతకు అర్థం అవుతుంది. ఆయన దృష్టిలో సమ న్యాయం, సామాజిక న్యాయం, సామాజిక చేర్పు అనే అంశాలను నేటి సాంకేతిక యుగానికి అనుసంధానం చేస్తూ, డిజిటల్ డివైడ్ లేని సమాజం వైపు అడుగులు వేయడం వలన సాంకేతిక సమసమాజ చేర్పుకు నాంది పలకాలని పిలుపును ఇవ్వడం ఈ పుస్తకం యొక్క ఒక ముఖ్య ఉద్దేశ్యం. సాంకేతిక విప్లవం నేటి కాలపు విజయం అని అభివర్ణించే ఈ కాలంలో విద్య మరియు సాంకేతిక సాధికారత గురించి, సాంకేతిక ప్రజాస్వామ్యం గురించి రచయిత లేవనెత్తిన అంశాలు మనల్ని ఆలోచింపజేస్తాయి. మనం ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య సమాచార గోప్యత లేకపోవడం లేదా సమాచార దోపిడీ (మనకు తెలియకుండానే మన సమాచారం ఇతరులు వినియోగించడం. ఉదాహరణకు మనకు తెలియని కంపెనీల నుండి, బ్యాంకుల నుండి మనకు ఫోన్ రావడం రోజూ జరుగుతూనే ఉంటుంది. అది సమాచార చౌర్యం అని తెలిసినా ఏమి చెయ్యాలో తెలియదు) గురించి వివరించారు రచయిత.


# పెళ్లింట్లో విషాదం. పెళ్లి బృందం ట్రాక్టర్ బోల్తా



పాపన్నపేట: బాచారం గ్రామాన్ని విధి వక్రీకరిస్తుందనే చెప్పవచ్చు.. 40 రోజుల వ్యవధిలోనే గ్రామానికి చెందిన ఐదుగురు మృత్యువాత పడ్డారు. అందులో ముగ్గురు పురుషులు, ఇద్దరూ మహిళలు ఉన్నారు. గత ఫిబ్రవరి 20న సాయంత్రం నిశ్చితార్థానికి వెళ్లి వస్తు అల్లాదుర్గం మండలం గడి పెద్దాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బాచారం గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మరువకముందే.. బుధవారం మరో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతి చెందారు. వివరాల్లోకి వెళితే.. బాచారం గ్రామానికి చెందిన సొంగ రాము వివాహం గురువారం జరగవలసి ఉండగా..

పెళ్లి కూతురును తీసుకురావడానికి బుధవారం కులస్తులు, గ్రామస్తులతో కలిసి ట్రాక్టర్ లో జోగిపేటకి వెళుతుండగా జోగిపేట మండల పరిధిలోని మన్నాన్పల్లి గ్రామ శివారులోని మూలమలుపు వద్ద ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో జెట్టిగారి సంగమ్మ (45), రావుగారి బూదమ్మ (46)లు అక్కడికక్కడే మృతి చెందారు. 20 మంది వరకు తీవ్ర గాయాలు కావడంతో జోగిపేట్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# అప్పులు తీర్చే మార్గం లేక...పెట్రోలు పోసుకుని దంపతుల ఆత్మహత్య



జనగామ: వ్యాపారం కోసం చేసిన అప్పులు తీర్చే మార్గం కనిపించక మనస్తాపంతో దంపతులు బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ సంఘటన జనగామ జిల్లా కేంద్రం వీవర్స్ కాలనీ లో మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది.

మృతుల కుమారుడు తెలిపిన వివరాల మేర కు.. తమిళనాడుకు చెందిన రాజ్ సెల్వరాజ్ (55), భార్య భాగ్యలక్ష్మి (45)కి ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. మూడు దశా బ్దాల క్రితం వ్యాపారం కోసం వచ్చి వీవర్స్ కాలనీలో స్థిరపడ్డారు.

రెండేళ్ల క్రితం పెద్ద కుమారుడి వివాహం చేశారు. అనంతరం వ్యాపారంలో వరుసగా నష్టాలు వచ్చాయి. దీంతో సెల్వరాజ్ మొత్తం రూ.50 లక్షల అప్పు చేశా రు. ఈ విషయమై భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండటంతో ఇద్దరు కుమా రులు వేరుగా ఉంటూ వ్యాపారం చేసుకుంటు న్నారు. రోజురోజుకూ సెల్వరాజ్ వ్యాపారం తగ్గిపోవడంతో అప్పులు తీర్చే మార్గాలు మూ సుకుపోయాయి.

దీంతో మనస్తాపానికి గురైన భార్యాభర్తలు అర్ధరాత్రి సమయంలో ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నారు. ఇంట్లో నుంచి వస్తున్న పొగను గమనించిన వాచ్ మన్ చిన్న కుమారుడు చిన్నస్వామికి ఫోన్ చేయడంతో అక్కడికి చేరుకుని తలుపులు తెరిచి చూసేసరికి అప్పటికే దంపతులు పూర్తిగా కాలిపోయి మృతి చెందారు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రఘుపతిరెడ్డి తెలిపారు.

# భారత్‌లోని నిరుద్యోగుల్లో 83 శాతం మంది యువతనే

న్యూఢిల్లీ : భారత్‌లోని నిరుద్యోగుల్లో 83 శాతం మంది యువతేనని ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ పేర్కొంది. 2022లో భారత్‌లోని మొత్తం నిరుద్యోగ జనాభాలో యువత 83 శాతం మంది ఉన్నారని తెలిపింది. ఐఎల్‌వో, ఇన్‌స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ డెవలప్‌మెంట్ సంయుక్తంగా రూపొందించిన 'ఇండియా ఎంప్లాయ్ మెంట్ రిపోర్ట్ 2024'ను చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ (సీఈఏ) వీ అనంత నాగేశ్వరన్ విడుదల చేశారు.కాగా, నిరుద్యోగుల్లో విద్యావం తులైన యువకులు 2000లో 54.2 శాతం మంది ఉండగా, 2022లో ఇది 65.7 శాతానికి పెరిగినట్లు ఈ నివేదిక పేర్కొంది. అలాగే చదువుకున్న నిరుద్యోగుల్లో పురుషుల (62.2 శాతం) కంటే స్త్రీలు (76.7 శాతం) ఎక్కువగా ఉన్నారని తెలిపింది. భారత్‌లోని పట్టణ ప్రాంత యువ విద్యావంతులలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా కేంద్రీకృతమైందని ఈ రిపోర్ట్ పేర్కొంది. 2000 నుంచి 2019 వరకు యువకుల ఉపాధి, ఉపాధి పెరుగుదల తక్కువగా కనిపించిందని పరిశోధకులు గుర్తించారు.

## ఓటీటీలోకి అభినవ్ గోమఠం

# 'మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా'. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?

టాలీవుడ్ ప్రముఖ కమెడియన్ అభినవ్ గోమఠం గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. మళ్లీరావా చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి 'ఈ నగరానికి ఏమైంది', 'మీకు మాత్రమే చెప్తా', 'ఇచ్చట వాహనములు నిలపరాదు' సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు.

ఇక ఈ సినిమాలు ఇచ్చిన జోష్‌తో ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు. అయితే అభినవ్ గోమఠం తాజాగా నటించిన కామెడీ ఎంటర్‌టైనర్ 'మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా..!'ఈ సినిమాకు తిరుపతి రావు దర్శకత్వం వహించగా.. వైశాలి రాజ్, లావణ్య రెడ్డి కథనాయికలుగా నటించారు. ఈ చిత్రం ఫిబ్రవరి 23న విడుదలై మంచి విజయం అందుకుంది. అయితే ఈ సినిమా తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా మార్చి 29 (శుక్రవారం) నుంచి ఇది స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. గోదావరి ప్రాంతంలో ఉన్న ఒక చిన్న పలెటూళ్లో మనోహర్ (అభినవ్ గోమఠం) అనే వ్యక్తి గొప్ప పెయింటర్ అవ్వాలని.. అలాగే తన ఊరిలోనే దానిపై మంచి బిజినెస్ పెట్టి లైఫ్ లో సెటిల్



అవుదామని కలలు గంటూ ఉంటాడు. ఈ క్రమంలో పరిచయమైన ఉమాదేవి తన కి ఎలా సహాయపడింది. మధ్యలో వీళ్ళ లవ్ ట్రాక్ ఏంటి? అసలు మనోహర్‌కు తాను కలలు గన్న జీవితం దొరుకుతుందా లేదా అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే. కాసుల క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై వంశీ నందిపాటి సమర్పణలో ఆరేం రెడ్డి, ప్రశాంత్, భవాని కాసుల ఈ సినిమాను నిర్మించారు.

# సందీప్ రెడ్డి వంగా నయా స్టెప్.. మూవీ లవర్స్‌లో జోష్

విజయ్ దేవరకొండ టైటిల్ రోల్‌లో అర్జున్ రెడ్డి సినిమా తెరకెక్కించి ఎంట్రీలోనే ఇండస్ట్రీని షేక్ చేశాడు సందీప్ రెడ్డి వంగా

ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులు కొల్లగొట్టడమే కాదు.. నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. విజయ్ దేవర కొండకు మాస్ ఇమేజ్ సంపాదించి పెట్టింది. ఈ హీరోకు అర్జున్ రెడ్డికి ముందు.. తర్వాతగా మారిపోయింది కెరీర్. చివరగా యానిమల్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాగా.. ఈ మూవీ రికార్డు కలెక్షన్లను రాబట్టి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. కాగా ఈ క్రేజీ డైరెక్టర్‌కు సంబంధించిన ఆసక్తికర వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటివరకు భారీ సినిమాలతో అలరించిన సందీప్ రెడ్డి ఇక నుంచి చిన్న సినిమాలను కూడా ప్రేక్షకులకు అందించబోతున్నాడన్న వార్త మూవీ లవర్స్‌లో జోస్ నింపుతోంది. తాజా టాక్ ప్రకారం సందీప్ రెడ్డి రాబోయే రోజుల్లో లో బడ్జెట్ సినిమాలను తెరకెక్కించడంలో భాగంగా ఇండస్ట్రీకి కొత్త టాలెంట్‌ను పరిచయం చేయాలనుకుంటున్నట్టు ఇన్‌సైడ్ టాక్.

సందీప్ రెడ్డి ఇప్పటికే హైదరాబాద్‌లో ఓ ఆఫీస్‌ను లీజ్‌కు తీసుకున్నాడని వార్తలు వచ్చాయి. కాగా ఇక్కడి నుంచే రానున్న రెండు సంవత్సరాల



పాటు తన వర్క్ పై ఫోకస్ పెట్టబోతున్నాడట. ఇందులో భాగంగా తన టీం కథలను విననుండగా..

సందీప్ రెడ్డి ఫైనల్ చేయనున్నాడట. మొత్తానికి టాలీవుడ్‌కు మరికొందరు దర్శకులను పరిచయం చేయాలని గట్టిగానే ఫిక్సయ్యాడని తాజా అప్‌డేట్‌తో అర్థమవుతోంది. ఈ స్టార్ డైరెక్టర్ యానిమల్ సీక్వెల్ చేయబోతున్నాడని తెలిసిందే.

# బుచ్చిబాబు సర్‌ప్రైజ్ అప్‌డేట్.. రాంచరణ్ ఆర్‌సీ16 నుంచి స్టన్నింగ్ న్యూస్

టాలీవుడ్ స్టార్ హీరో రాంచరణ్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఓ వైపు శంకర్ దర్శకత్వంలో ఆర్‌సీ 15గా వస్తున్న గేమ్ ఛేంజర్ షూటింగ్ దశలో ఉండగానే..

ఉప్పెన ఫేం బుచ్చిబాబు సాన దర్శకత్వంలో %=జ%16 సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడని తెలిసిందే. ఇటీవలే హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంఛ్ అయింది. రాంచరణ్ పుట్టినరోజు సందర్భంగా బుచ్చిబాబు ఆసక్తికర అప్‌డేట్ ఇచ్చి అందరినీ సర్‌ప్రైజ్ చేశాడు. ఇంతకీ అదేంటో తెలుసా..? మ్యూజిక్ సెన్సేషన్ ఏఆర్ రెహమాన్ ఇప్పటికే మూడు అద్భుతమైన పాటలను సిద్ధం చేశాడట. అంతేకాదు %=జ%16 ఫస్ట్ ట్రాక్ విడుదల నుంచి ప్రేక్షకులు ఎంజాయ్ చేయడం పక్కా అని చెప్పి.. అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చి సూపర్ థ్రిల్ అయ్యేలా చేస్తున్నాడు బుచ్చిబాబు . ఇంకేంటి మరి రాంచరణ్ అభిమానులు అదిరిపోయే పాటలకు డ్యాన్స్ చేసేందుకు రెడీగా ఉండండి. ఆర్‌సీ16 పూజా కార్యక్రమాల ఫొటోలు ఇప్పటికే షేర్ చేశారు మేకర్స్. ఈ సందర్భంగా దిగిన ఫొటోలను రాంచరణ్ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ.. ఆర్‌సీ 16 కోసం ఎదురుచూస్తున్నా.. అని క్యాప్షన్ ఇచ్చాడు. ఒక ఫొటోలో సుకుమార్, బుచ్చిబాబు సాన, మైత్రీ మూవీ మేకర్స్ టీం, బోనీకపూర్ అండ్ హీరోహీరోయిన్లుండగా..



మరో స్టిల్‌లో చరణ్, జాన్వీ చిట్ చాట్ చూడొచ్చు. ఈ స్టిల్స్ ఇప్పటికే వైరల్ అవుతున్నాయి. ఆర్‌సీ 16లో రాంచరణ్ ఉత్తరాంధ్ర మాండలికంలో మాట్లాడనున్నాడని ఇన్‌సైడ్ టాక్. సుకుమార్ రైటింగ్స్-మైత్రీ మూవీ మేకర్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఆర్‌సీ 16 చిత్రానికి ఏఆర్ రెహమాన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, మ్యూజిక్ అందించబోతున్నాడు. రాంచరణ్ వీటితోపాటు సుకుమార్ హెూం బ్యానర్ సుకుమార్ రైటింగ్స్ లో %=జ%17 కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. గేమ్ ఛేంజర్ సెట్స్‌పై ఉండగానే ఆర్‌సీ 16, ఆర్‌సీ 17 అప్‌డేట్స్ రావడంతో ఆనందంలో ఎగిరిగంతేస్తున్నారు మెగా అభిమానులు.

# విజువల్స్‌లో సహజత్వం కనిపించాలంటున్న కేయూ మోహనన్

భారతీయ సినిమాటోగ్రాఫర్స్‌లో గొప్ప ప్రతిభావంతుడిగా గుర్తింపును తెచ్చుకున్నారు కేయూ మోహనన్. బాలీవుడ్‌లో డాన్, తలాష్, అంధాధున్ తెలుగులో 'మహర్షి' వంటి చిత్రాలకు సినిమాటోగ్రఫీ అందించారాయన.

ఆయన ఛాయాగ్రాహకుడిగా బాధ్యతలు నిర్వర్తించిన తాజా చిత్రం 'ఫ్యామిలీస్టార్'. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా పరశురామ్ దర్శకత్వంలో దిల్‌రాజు, శిరీష్ నిర్మించిన ఈ చిత్రం ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది.

ఈ సందర్భంగా కేయూ మోహనన్ పాత్రికేయులతో ముచ్చటిస్తూ "ఫ్యామిలీస్టార్' ఓ అందమైన కుటుంబ కథా చిత్రం. ఓ మధ్యతరగతి యువకుడి కథ. అతను ఫ్యామిలీ కోసం ఏం చేశాడన్నది ఆసక్తికరంగా ఉంటుంది. ఓ కాలనీ సెట్‌లో ఎక్కువశాతం షూటింగ్ జరిపాం. సహజమైన కథకు తగినట్లు అంతే సహజంగా విజువల్స్ అందించే ప్రయత్నం చేశాను. లైటింగ్ కూడా నేచురల్‌గా ఉంటుంది. ఓ మధ్యతరగతి కుటుంబాన్ని తెరపై చూస్తున్న అనుభూతి కలుగుతుంది' అన్నారు.

సినిమాటోగ్రఫీ విషయంలో తాను సహజత్వానికి ప్రాధాన్యతనిస్తానని, ఈస్థటిక్ సెన్స్‌తో విజువల్స్‌ను అందించడానికి ఇష్టపడతానని కేయూ




మోహనన్ చెప్పారు. 'కొత్త ఎక్విప్‌మెంట్ అవసరమైతేనే వాడతాను. వాస్తవంగా నాకు కమర్షియల్ సినిమాలకంటే ప్రయోగాత్మక ఆర్ట్ సినిమాలే ఎక్కువ ఇష్టం. అందులో అత్యంత సహజంగా సన్నివేశాన్ని తెరపై తీసుకురావొచ్చు' అని ఆయన తెలిపారు. 'ఫ్యామిలీస్టార్' కుటుంబమంతా కలిసి చూడాల్సిన చిత్రమని.. దర్శకుడు పరశురామ్ కుటుంబ విలువల్ని తెలియజేస్తూ ఈ సినిమాను తెరకెక్కించాడని కేయూ మోహనన్ పేర్కొన్నారు.

# జరగండి జరగండి.. జాబిలమ్మ జాకెట్టేసుకొచ్చింది

అగ్ర కథానాయకుడు రామ్‌చరణ్ బుధవారం తన జన్మదినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తాజా చిత్రం 'గేమ్ ఛేంజర్' నుంచి 'జరగండి..' అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు.

శంకర్ దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో విడుదలకానుంది.'జరగండి జరగండి.. జాబిలమ్మ జాకెట్టేసుకొచ్చెనండి.. జరగండి జరగండి ప్యారడైజ్ పావడేసుకొచ్చెనండి..' అంటూ చక్కటి సాహిత్యంతో ఈ పాట ఆకట్టుకునేలా ఉంది. తమన్ స్వరపరచిన ఈ గీతాన్ని అనంతశ్రీరామ్ రచించగా, దలేర్ మెహందీ, సునిధీ చౌహాన్ ఆలపించారు. ఈ పాటలో నాయకానాయికలు రామ్‌చరణ్, కియారా అద్వాణీ జోడీ చక్కటి కెమిస్ట్రీతో మెప్పించారు. దర్శకుడు శంకర్ తనదైన శైలి భారీ హంగులతో కన్నులపండువగా ఈ గీతాన్ని తెరకెక్కించాడు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని 150 థియేటర్లలో ఈ పాటను ప్రదర్శించారు. ఈ చిత్రానికి కెమెరా: తిరుణావుక్కరసు, సంగీతం: తమన్, సంభాషణలు: సాయిమాధవ్ బుర్రా, ఆర్ట్: అవినాష్ కొల్లా, దర్శకత్వం: శంకర్.



అగ్ర హీరో రామ్‌చరణ్, ఉపాసన దంపతులు బుధవారం తిరుమల శ్రీవారిని దర్శించున్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా రామ్‌చరణ్ దర్శనానికి వచ్చారు. కుమార్తె క్లీంకారతో కలిసి స్వామి వారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వారికి ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అందుకే బాలీవుడ్ వద్దనుకున్నా: త్రిష

ప్రస్తుతం దక్షిణాదిలో లక్కీయెస్ట్ హీరోయిన్ ఎవరంటే అందరూ త్రిష పేరునే చెబుతున్నారు. ఇక కెరీర్ ముగిసిపోయింది అనుకుంటున్న తరుణంలో ఈ భామ ఒక్కసారిగా తారాపథంలో దూసుకువచ్చింది. 'పొన్నియన్ సెల్వన్' చిత్రంతో సక్సెస్‌ఫుల్ సెకండ్ ఇన్నింగ్స్‌ను మొదలుపెట్టింది. ప్రస్తుతం ఈ భామ చేతిలో పలు భారీ చిత్రాలున్నాయి. దక్షిణాదిలో అగ్ర నాయికలందరూ ప్రస్తుతం బాలీవుడ్‌లో కూడా అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

హిందీలో కూడా ఈ అమ్మడికి అవకాశాలొస్తున్నాయని చెబుతున్నారు. ఇదే విషయమై త్రిష స్పందిస్తూ "కట్టామిఠా' (2010) చిత్రంతో హిందీలో అడుగుపెట్టాను. ఆ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. ఆ సినిమా ఫెయిల్యూర్ వల్లే నాకు బాలీవుడ్‌లో అవకాశాలు రాలేదని చాలా మంది అనుకున్నారు.

అందులో నిజం లేదు. ఆ సమయంలో నా కుటుంబాన్ని ముంబయికి మార్చడానికి మనసు ఒప్పుకోలేదు. బాలీవుడ్‌కు వెళితే ఇక్కడ చాలా



సినిమాలను వదులుకోవాల్సి ఉంటుంది. అప్పుడు దక్షిణాదిలో నాకున్న క్రేజ్ దృష్ట్యా బాలీవుడ్ సినిమాలు వొద్దనుకున్నాను' అని చెప్పింది త్రిష. ప్రస్తుతం ఈ భామ కమల్‌హాసన్ 'థగ్‌లైఫ్', చిరంజీవి 'విశ్వంభర', అజిత్ 'విడాముయర్చి' చిత్రాల్లో కథానాయికగా నటిస్తున్నది.

# సమ్మర్ స్పెషల్‌గా విడుదల

కన్నడ నిర్మాత, రచయిత, దర్శకుడు హీరో డార్లింగ్ కృష్ణ నటించిన చిత్రం 'లవ్ మోక్టైల్ 2'. ఈ మూవీ నుంచి 'ఎవరితో పయనం..' సాంగ్ రిలీజ్ చేశారు. ఈ సినిమాకి సంగీత దర్శకుడిగా నకుల్ అభయాన్కర్ మంచి మ్యూజిక్ అందించారు. ఈ పాటకి గురు చరణ్ లిరిక్స్ అందించగా, యోగి సురేష్ అద్భుతంగా పాడారు. డార్లింగ్ కృష్ణ గతంలో జాకీ, మధరంగి, రుద్రతాండవ, చార్లీ, లవ్ మాక్టైల్ వంటి సినిమాలతో బ్లాక్‌బస్టర్స్ అందుకున్నారు. ఈ సినిమాలో మిలిన నాగరాజ్, అమృత అయ్యంగర్, రచల్ డేవిడ్, నకుల్ అభయాన్కర్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. అలాగే తాను నిర్మాతగా, దర్శకుడుగా వ్యవహరిస్తూ, హీరోగా నటించిన 'లవ్ మోక్టైల్, లవ్ మోక్టైల్ 2' చిత్రాలతో కన్నడలో బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్నారు. ఇప్పుడు ఈ సినిమాని తెలుగులో కంచి కామాక్షి కోలకతా కాళీ క్రియేషన్స్ పతాకం పై ఎంవిఆర్ కృష్ణ నిర్మాతగా వ్యవహరిస్తూ మన ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'కన్నడలో బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన ఈ సినిమాని వేసవి సెలవుల్లో తెలుగు



ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాం. ఈ సినిమాకి సంబంధించిన టీజర్, ట్రైలర్, రిలీజ్ డేట్‌తో గ్రాండ్‌గా మీ ముందుకు వస్తాం' అని తెలిపారు.

# ప్రేక్షకుల్ని మెప్పించే సరికొత్త కాన్సెప్ట్



నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వ కార్తికేయ, ఆయూషి పటేల్ హీరో, హీరోయిన్లుగా నటించిన చిత్రం 'కలియుగం పట్టణంలో'. కొత్త కాన్సెప్ట్‌తో రాబోతున్న ఈ మూవీకి కథ, డైలాగ్స్, స్క్రీన్ ప్లే, దర్శకత్వం రమాకాంత్ రెడ్డి వహించారు. డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, జి.మహేశ్వరరెడ్డి, కాటం రమేష్‌లు నిర్మించిన ఈ చిత్రం ఈనెల 29న రాబోతోంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఈ చిత్ర ప్రీ-రిలీజ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు. హీరో సుమన్, నిర్మాత ఏ.ఎం.రత్నం ముఖ్య అతిథులుగా విచ్చేసి, చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు.

నిర్మాత డా.కందుల చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ,'నేను విద్యావేత్తగా ఇంజనీరింగ్ కాలేజీలను నిర్వహిస్తున్నాను. పిల్లల్లో ఉన్న ప్యాషన్‌కు ఓ ఫ్లాట్ ఫాం కల్పించాలనే ఉద్దేశంతోనే నాని మూవీ వర్క్స్‌ను స్థాపించాను. నేను ఉన్న, పెరిగిన ఊరుని తెరపై చూపించాలనే కోరిక ఉండేది. రమాకాంత్ రెడ్డి చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. మా టీజర్, ట్రైలర్ అందరికీ బాగా నచ్చాయి. సినిమా కూడా అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను' అని అన్నారు. 'మా చిత్రం ఇంత త్వరగా పూర్తయి, రిలీజ్‌కు రెడీ అవ్వడానికి ఓబుల్ రెడ్డి కారణం. కథ, పాత్రలు, సంగీతం, ఫొటోగ్రఫీ.. ఇలా అన్ని బాగా వచ్చాయి' అని మరో నిర్మాత మహేశ్వర్ రెడ్డి చెప్పారు. మరొక నిర్మాత కాటం రమేష్ మాట్లాడుతూ,' దర్శకుడు రమాకాంత్, నాని సహకారం వల్లే సినిమా ఇంత బాగా వచ్చింది. విశ్వ కార్తికేయ, ఆయుషి పటేల్ చక్కగా నటించారు' అని తెలిపారు.

డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ, 'కలియుగం పట్టణంలో అజరు మంచి సంగీతాన్ని ఇచ్చారు. దేవీ ప్రసాద్ వంటి సీనియర్లను డైరెక్ట్ చేయడం, ఆస్కార్ విన్నర్ చంద్రబోస్ వంటి వారితో పని చేయడం ఆనందంగా ఉంది' అని అన్నారు.

# కఠిన నిర్ణయం.. కానీ అది ముగిసిన చాప్టర్

బాలీవుడ్‌లో పెళ్లి- విడాకులు అనేవి సర్వసాధారణమైపోయాయి. కొందరు విడాకులు తీసుకున్న తర్వాత కూడా మాజీ పార్ట్‌నర్‌తో స్నేహాన్ని కొనసాగిస్తుంటే మరికొందరు మాత్రం పరిచయమే లేనట్లు ఎడమొహం పెడమొహంగా ఉంటున్నారు.

బాలీవుడ్ మాజీ దంపతులు షెఫాలి షా- హర్ష్ చాయ రెండో కోవలోకి వస్తారు.

కఠిన నిర్ణయం..

వీరిద్దరూ 1994లో పెళ్లి చేసుకోగా 2000వ సంవత్సరంలో విడాకులు తీసుకున్నారు. అదే ఏడాది నటి.. దర్శకుడు విపుల్ అమృత్‌లాల్ షాను పెళ్లి చేసుకుంది. మరోవైపు హర్ష్ 2003లో నటి సునీత సేన్‌గుప్తాను పెళ్లాడాడు. తాజాగా హర్ష్.. తన విడాకుల గురించి




మాట్లాడుతూ.. అది చాలా కష్టమైన నిర్ణయమే.. విడాకులు తీసుకుని 20- 25 ఏళ్లవుతోంది. అయినా అది ముగిసిన చాప్టర్ అని దీర్ఘంగా నిట్టూర్చాడు.

అసౌకర్యంగా ఫీలవను..

మళ్లీ అతడే నోరు విప్పుతూ.. కానీ ఇప్పుడు మేము స్నేహితులుగా కూడా మాట్లాడుకోవట్లేదు. అలా అని తనతో మాట్లాడటానికి నాకు ఏ ఇబ్బందీ లేదు. తను నాకు ఎదురైనా సరే నేనేమీ అసౌకర్యంగా ఫీలవను అని చెప్పుకొచ్చాడు. అటు షెఫాలి కూడా పెళ్లిలో జీవితాంతం సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని దీవిస్తారు. కానీ ఇది అందరికీ వర్తించదని తర్వాత అర్థమైంది. అన్ని పెళ్లిళ్లు నూరేళ్లు ఉండవని తెలుసుకున్నాను. మా బంధం వర్కవుట్ కాలేదు.. దానికి మనం ఏం చేయలేం అని చెప్పుకొచ్చింది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**